తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 10 ఫిబ్రవరి 2025 | పేజీలు-20

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



# ఎరుపెక్కిన ఇంద్రావతి!

- ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి నేషనల్ పార్క్‌లో భారీ ఎన్‌కౌంటర్
- 31 మంది మావోయిస్టులు మృతి
- ఇద్దరు జవాన్లు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- తెలంగాణ రాష్ట్ర కమిటీ లక్ష్యంగా సాగిన ఆపరేషన్
- మృతుల్లో చాలా వరకు జన మిలీషియా సభ్యులే..
- తెలంగాణకు చెందిన కీలక మావోయిస్టు కూడా ఉన్నట్టు ప్రచారం
- మృతదేహాల గుర్తింపు చేపడితే వివరాలు వెల్లడయ్యే చాన్స్

ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి ఎరుపెక్కాయి. అక్కడి ఇంద్రావతి నేషనల్ పార్క్‌లో ఆదివారం ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా చనిపోగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. చనిపోయిన మావోయిస్టుల వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రావతి నేషనల్ పార్కులో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ, ఇంద్రావతి ఏరియా కమిటీలు ఒకేచోట సంచరిస్తున్నట్టుగా పోలీసులకు సమాచారం అందింది.

2



## భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యము కల్పించాలి

భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ 2 లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభలను బి ఓ సి మండల అధ్యక్షుడు



## దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.  పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల మహదేవుని ఆలయంలో వంటశాల షెడ్ నిర్మాణ పనులకు ఆదివారం నాడు ఆయన శంకుస్థాపన చేశారు.



# ఎరుపెక్కిన ఇంద్రావతి!

భద్రాద్రి కొత్తగూడెం/చర్ల: ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి ఎరుపెక్కాయి. అక్కడి ఇంద్రావతి నేషనల్ పార్క్‌లో ఆదివారం ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా చనిపోగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. చనిపోయిన మావోయిస్టుల వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రావతి నేషనల్ పార్కులో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ, ఇంద్రావతి ఏరియా కమిటీలు ఒకేచోట సంచరిస్తున్నట్టుగా పోలీసులకు సమాచారం అందింది. దీనితో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లకు చెందిన జవాన్లు కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 8 గంటలకు బలగాలు, మావోయిస్టులు ఎదురుపడటంతో ఎన్‌కౌంటర్ జరిగింది. అనంతరం ఘటనా స్థలంలో 31 మంది మావోయిస్టుల మృతదేహాలు లభించాయి. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు చనిపోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ప్రత్యేక హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, ఇన్సాస్, ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లను, పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

**మృతుల్లో తెలంగాణ నేతలు?**

ఛత్తీస్‌గఢ్ %–% మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఇంద్రావతి నేషనల్ పార్కులో మావోయిస్టు తెలంగాణ స్టేట్ కమిటీ షెల్టర్ తీసుకోగా, ఇంద్రావతి ఏరియా కమిటీ రక్షణగా ఉందని పోలీసులకు సమాచారం అందింది. దీనితో వివిధ భద్రతా దళాలకు చెందిన 650 మందికిపైగా జవాన్లు వేర్వేరు దిశల నుంచి శుక్రవారం రాత్రి కూంబింగ్ చేపట్టారు. శనివారం రాత్రికల్లా మావోయిస్టులు బస ప్రదేశాన్ని భద్రతా దళాలు చుట్టుముట్టాయి.

ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు జరపడంతో జవాన్లు ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో ఎక్కువ మంది జనమిలీషియా సభ్యులే ఉన్నట్టు సమాచారం. వారితోపాటు తెలంగాణ కమిటీకి చెందిన కీలక నేత కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. మృతదేహాల గుర్తింపు ప్రక్రియ మొదలైతే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశముంది.

**టార్గెట్ చేసి.. రెండో సారి..**

భద్రతా దళాలు కొన్ని నెలలుగా మావోయిస్టు తెలంగాణ కమిటీ టార్గెట్‌గా పనిచేస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ%–% ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని పూజారీ కాంకేర్ అడవులను జల్లెడపట్టడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో జనవరి 16న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు చనిపోగా.. మిగిలినవారు తప్పించుకున్నారు. ఆ ఘటనలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతి చెందినట్టు ప్రచారం జరిగింది. కానీ దామోదర్ సురక్షితంగానే ఉన్నారని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ క్రమంలో రెండోసారి తెలంగాణ కమిటీ లక్ష్యంగా ఇంద్రావతి నేషనల్ పార్క్‌లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.

**దండకారణ్యంపై భద్రతా దళాల పట్టు**

మావోయిస్టులు స్థాపించిన జనతన సర్కారుకు దండకారణ్యమే కేంద్ర బిందువుగా నిలిచింది. కానీ గడిచిన ఏడాదిలో భద్రతా బలగాలు దండకారణ్యాన్ని క్రమంగా తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నాయి. గత ఏడాది చివరిలో కొండపల్లిలో భద్రతా దళాల క్యాంపు ఏర్పాటైన తర్వాత.. దండకారణ్యం తమకు సురక్షితం కాదని మావోయిస్టులు నిర్ణయానికి వచ్చారు. అక్కడున్న వివిధ కమిటీలు, దళాలకు చెందిన కీలక నేతలు సమీపంలో ఉన్న టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు తరలివెళ్లినట్టు ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం.

**టైగర్ రిజర్వ్‌లపై ఫోకస్**

ఇంద్రావతి నేషనల్ పార్క్ 2,779 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో విస్తరించి ఉంది. దీన్ని 1983లో టైగర్ రిజర్వ్‌గా ప్రకటించారు. మావోయిస్టుల అడ్డాలైన అబూజ్‌మడ్, దండకారణ్యం మధ్య ఈ అడవి వారధిగా నిలిచింది. ఇందులో సగానికిపైగా మావోయిస్టుల ఆధీనంలోనే ఉంది. ఫారెస్టు గార్డులు కూడా అక్కడ కాలు పెట్టలేని పరిస్థితి ఉందని అంటారు. ఇలా టైగర్ రిజర్వులలో షెల్టర్ తీసుకుంటున్న మావోయిస్టులపై కొన్నేళ్లుగా భద్రతా దళాలు ఫోకస్ చేశాయి. ఇంతకుముందు ఉదంతి %–% సీతానది టైగర్ రిజర్వ్‌లో భాగంగా ఉన్న ఘరియాబండ్ అడవుల్లో జనవరి 24న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి సహా 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇప్పుడు ఇంద్రావతి రిజర్వు ఫారెస్ట్‌లో ఏకంగా 31 మంది మృతి చెందారు.

**గడువు కంటే ముందే మావోయిస్టుల అంతం: అమిత్‌షా**

మావోయిస్టు ముక్త భారత్ లక్ష్యంగా సాగుతున్న ఆపరేషన్‌కు ‘ఇంద్రావతి’తో భారీ విజయం దక్కిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గడువుగా పెట్టుకున్న 2026 మార్చి కంటే ముందే దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామన్నారు. ఎన్‌కౌంటర్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు దేశం రుణపడి ఉంటుందని చెప్పారు. ఆ జవాన్ల కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా దళాలకు ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే యాంటీ నక్సల్స్ ఆపరేషన్స్ వేగంగా జరుగుతున్నాయన్నారు.

**40 రోజుల్లో 81 మంది మృతి**

ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది మొదలైన 40 రోజుల్లో 81 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో చనిపోయారు. అందులో 65 మంది బస్తర్‌లో జరిగిన ఘటనల్లో కన్నుమూశారు. గతేడాది ఛత్తీస్‌గఢ్‌లో 217 మంది మావోయిస్టులు చనిపోయినట్టు పోలీసులు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాలలు త్వరలో కృతజ్ఞత బహుమతి ఇస్తారు

**అశ్వాపురం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాలలు త్వరలో కృతజ్ఞత బహుమతి ఇస్తారని మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ అన్నారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ %ాజ% వర్గీకరణ ఏకపక్షంగా జరిగిందన్నిరు. పార్లమెంటు ద్వారా జరిగే వర్గీకరణ అసెంబ్లీ ద్వారా చేయటం ఒక కుట్ర . 2011 జనాభా లెక్కల ప్రకారం చేయటం వల్ల ఏం శాస్త్రీయత ఉంటుందని మాలలు రోడ్డుమీదికి రాండి అడుగడుగున నిలదీయండని పిలుపునిచ్చారు. ఎక్కువ కాలం ఈ వర్గీకరణ ప్రక్రియ నిలవదు. సుప్రీంకోర్టుకు తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ ఉందన్నారు. మాలలు జరుగుతున్న అన్యాయాలపై త్వరలో గడపగడపకు వెళ్లి ఇటీవల అసెంబ్లీలో ఆమోదించిన %ాజ% వర్గీకరణ అంశం పూర్తిగా శాస్త్రీయతమైనది అని సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ చేపట్టడాన్ని మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన మాలలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని వాపోయారు పూర్తిగా మద్దతిచ్చిన బిజెపి ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఎందుకు వర్గీకరణ అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దీనిపై న్యాయ



పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల నాయకులు. చెట్టి మల్లేష్. జూపల్లి ధ్రువ కుమార్. మేకల సామ్యేలు. దొడ్డ వెంకటేశ్. బర్ల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ ను నిరసిస్తూ చలో ఇందిరాపార్క్

**- సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):



బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పదివేల మందితో రేపు అనగా 10 వ తేదీన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని చేవెళ్ల డివిజన్ లోని కార్మికులకు, కర్షకులకు, పేద ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే బడ్జెట్ లో కేటాయింపులు చేస్తున్నారని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ నుంచి 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులు, ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు. బిజెపి పార్లమెంట్ సభ్యులకు చిత్తశుద్ధి ఉంటే నరేంద్ర మోడీతో కొట్లాడి అధిక నిధులు తీసుకురావాలని లేనిపక్షంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. రేపు జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులు కర్షకులు పేద ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పథకాల విజేతలకు అభినందనలు తెలియజేసిన కొండ విజయకుమార్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):

కేరళ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ మాస్టర్స్ పోటీల్లో పథకాలు సాధించిన విజేతలను తెలంగాణ సంయుక్త కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ అభినందించారు. చందానగర్ హుడాకాలనీ లో నిర్వహించిన కార్యక్రమంలో పథకాలు సాధించిన వారిని అభినందిస్తూ రానున్న పోటీల్లో మరిన్ని పథకాలు సాగించేందుకు స్టేడియాలలో శిక్షణ అందచేస్తామని కొండ విజయ్ తెలిపారు. పీజేఆర్ స్టేడియం తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శిక్షణ పొందిన అజయ్ కుమార్, రామారావు, ఏసురత్నం, నాగలక్ష్మి, స్వాతి, మానసపతి, శివాలీలరెడ్డి, స్వాతి గౌడ్, జయలక్ష్మి, మల్లేశ్వరి, శైలజ, భావాని తదితరులు పథకాలు సాదించిన వారిలో ఉన్నారు. మొత్తం 21 పథకాలు రాగా, 7 బంగారు, 7 రోజంతా, 7 కాంస్య పథకాలు సాదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి తో పాటు మాస్టర్స్ పాల్గొన్నారు.

# వాణి కాన్వెంట్ స్కూల్ లో వండర్ కిడ్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు

**-బోయినపల్లి వాణి కాన్వెంట్ స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన ను ప్రారంభిస్తున్న mla శ్రీ గణేష్ , పాండు యాదవ్**

సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 9 .(ప్రజా జ్యోతి ).




విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు ప్రదర్శించడానికి , విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడుతాయని కంటోన్మెంట్ mla శ్రీ గణేష్ అన్నారు . ఈ విద్యా సంవత్సరంలో మండల , జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యం లో కంటోన్మెంట్ 6వ వార్డ్ లోగల వాణి కాన్వెంట్ లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు , ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ mla శ్రీ గణేష్ , కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, ముఖ్య అతిథులుగా ఫల్గుణి పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల వాణి, కరస్పాండెంట్ శ్రీనివాస్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ నేపథ్యం లో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల అద్భుత ఆవిష్కరణలు ప్రాజెక్టులను వారు తిలకిస్తూ వివరాలను అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక విద్యార్థిని పలకరించి వారిని అభినందించారు . ఈ సందర్భంగా mla మాట్లాడుతూ .. విద్యార్థులను విజ్ఞానశాస్త్రం వైపు మళ్లించి ఏటా ఒక అంశాన్ని ఎంచుకుని అందుకు అనుగుణంగా విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించేలా చేయాలనీ అన్నారు చిన్ననాటి నుండి విద్యార్థులకు పలు వైజ్ఞానిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విజ్ఞానం పట్ల విద్యార్థులకు అవగాహన ఉంటే వారు భవిష్యత్తులో ఏ విధంగా తయారు కావాలో ఇప్పటినుంచి నేర్చుకుంటారని ఆయన వ్యక్తం చేశారు తరగతి గదులలో ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి ఆయా రంగాలలో వారిని ప్రోత్సహిస్తే అద్భుత సృష్టిస్తారని అన్నారు , అనంతరం పాండుయాదవ్ మాట్లాడుతూ .. విద్యార్థుల మేధస్సు, సృజనాత్మకతకు ఇవి దోహదపడుతయని , ఉపాధ్యాయుల మార్గదర్శకంలో వివిధ రకాల ప్రాజెక్టులను రూపొందించి నిత్యం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం చూపే అవకాశముంది. అన్నారు శాస్త్ర, సాంకేతిక అంశాలపై అభిరుచి చూపుతున్న బాలలు భవిష్యత్తులో ఆయా రంగాల్లో శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఈ లాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయన్నారు . కార్యక్రమం లో స్థానిక బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్ , రాయల్ కుమార్ , బోయినపల్లి మార్కెట్ కమిటీ సభ్యులు , ప్రభాకర్ , సాయి శరత్ , పాటశాల యాజమాన్యం సభ్యులు ఉతేజ్ , శ్రీనికేత్ పాటశాల వైస్ ప్రిన్సిపాల్ రశ్మిత రాజ్ , వివిధ పాటశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గున్నారు .

# దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం





**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల మహాదేవుని ఆలయంలో వంటశాల షెడ్ నిర్మాణ పనులకు ఆదివారం నాడు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రతాప్ గౌడ్, వెంకటేష్, మల్లేష్ యాదవ్, శ్రీరాములు, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ మరియు శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి )



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సూరారం శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ మరియు శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కరణ్, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజు చారీ, నగేష్ రెడ్డి, తులసి, మౌనిష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ







-అలరించిన సాంకేతిక
-సాంస్కృతికోత్సవాలు
- విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు ఆదివారం నిర్వహించిన ఈడీఎం - డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చురగొన్నారు, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్,ఆత్మీయ అతిథిగా పాల్గొన్న %హ్చ్‌జూ% గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ప్రమాణ-2025ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. పలు కార్యశాలలు, ఆటో ఎక్స్ పో. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ తో పాటు వివిధ పోటీలు, ర్యాంప్ వాక్, నృత్యాలు, పాటల పోటీలను నిర్వహించారు. ఇవన్నీ విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపకరించాయనడంలో సందేహం లేదు. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో నికితా గాంధీ, మంగ్లీ తమ హుషారు పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఇక చివరి రోజు ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, పీఆర్ వో బ్రదర్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం- డీజే నైట్ ప్రదర్శనతో ప్రమాణ-2025 విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి గమనాన్ని కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాలలో హైదరాబాద్ నగరం లో ఉన్న పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని తమ ప్రతిభా ప్రదర్శించారు,ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధి రాహుల్ మండల్, పలువురు అధ్యాపకులు, ప్రమాణ కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యము కల్పించాలి

- లేబర్ అడ్డాల దగ్గర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి
- ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి




చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):

భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ 2 లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభలను బి ఓ సి మండల అధ్యక్షుడు రామచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి హాజరై మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక వసతులు మంచినీటి సౌకర్యము మొబైల్ టాయిలెట్స్ 5 రూపాయలకే భోజనము ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిఓసి కార్మికులందరూ లేబర్ కార్డులను తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణ రంగ కార్మికుల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఓసి ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐటియుసిజిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి స్వామి బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్ శ్రీను ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల మరియు కార్మికులు పాల్గొన్నారు. భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం మండల నూతన కమిటీ బిఓసి మండల అధ్యక్షుడిగా శ్రీను ఉపాధ్యక్షులుగా యాదగిరి, బాబు, హనుమంత ప్రధాన కార్యదర్శిగా రామచందర్ ఉప ప్రధాన కార్యదర్శిగా శ్రీను కార్యవర్గ సభ్యులుగా అంజమ్మ సావిత్రి రామచంద్రయ్య కృష్ణ మురళి శ్రీకాంత్ సుగుణమ్మ మరియు 15 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వి ఆర్ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని కె వి ఆర్ కాలనీ వాసులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కె వి ఆర్ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ బొంగునూరి కిషోర్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దూసకంటి పద్మ రావు, శామీర్పేట్ ప్రకాష్, క్యాసరం సత్యనారాయణ, మహేందర్ వంశీ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్ కలిసిన దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి..పుష్పగుచ్చం అందజేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వెంకటేశ్వర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు

## ట్రాన్స్ జెండర్లు వసూళ్లకు పాల్పడితే కేసులు సీఐ టంగుటూరి శ్రీను

గద్వాల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):



గద్వాల జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ల ఆగడాలు మితిమీరి పోయాయని గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను మండి పడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ లతో సమావేశం నిర్వహించారు.బలవంతపు వసూళ్లు చేయకూడదని హెచ్చరించారు.శుభకార్యాల్లో ఇండ్లకు వెళ్లి హల్చల్ చేయడం వంటి పనులు చేయకూడదన్నారు.ఆగడాలు ఆపకుంటే కఠినంగా చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఢిల్లీలో బిజెపి భారీ మెజార్టీతో గెలుపు హర్షనీయం

**– చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తేలి అనంత్ రెడ్డి**

**చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించడం చాలా సంతోషంగా ఉందని బిజెపి చేవెళ్ల మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 26 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం నెలకొల్పుతోందన్నారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పుతో బిజెపి శ్రేణులు ఆనందాన్ని నింపింది అన్నారు. ఆప్ ప్రభుత్వం పై అవినీతి ఆరోపణ రావడంతో ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారాన్నారు. బిజెపి పార్టీ ఢిల్లీలోనే కాదు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా విజయ ఢంక మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పక్క వచ్చేది మోదీ సర్కారే అని డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమని రాబోయే రోజుల్లో ఈ దేశం ఇంకా ముందుకు సాగాలంటే దేశం అభివృద్ధి పథంలో ఉండాలంటే నరేంద్ర మోడీ సర్కార్ ఈ దేశంలో ఉండాలన్నారు. ప్రతి రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం ఉంటే కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా కిందిస్థాయి పౌరుడికి కూడా అందుతాయని రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా ఇలాంటి ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని అన్నారు.

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో వాహనాల వేలం పాట



**చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ కార్యాలయం నందు ఎక్సైజ్ నేరంలో పట్టుబడిన ఐదు ద్విచక్ర వాహనాలు, ట్రాలి ఆటోను వేలంపాట ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత ప్రకటనలో తెలియజేశారు. ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ ఎక్సైజ్ జిల్లా అధికారి కృష్ణప్రియ ఆదేశానుసారం డిస్పోజల్ కమిటీ సూచన మేరకు వాటిని ఆర్టీఓ వాల్యుయేషన్ తర్వాతనే వేలంపాట వేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు సోమవారం ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని సూచించారు.కావున ఇట్టి వాహనాల వివరాలు ఎక్సైజ్ స్టేషన్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-25 ఏళ్ల తర్వాత కలుసుకున్న చిన్ననాటి విద్యార్థులు**

**శామీర్ పేట్, ఫిబ్రవరి 09,(ప్రజాజ్యోతి)**



శామీర్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లోని జిల్లా ఉన్నత పాఠశాలలో చదివిన 1999-2000 బ్యాచ్ కు చెందిన విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉప్పర్ పల్లి లోని లియోనియా రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 25 ఏండ్ల తరువాత పూర్వ విద్యార్థులు అందరు కలుసుకోవడంతో విద్యార్థి దశ నాటి తరగతి గదుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కుటుంబ వివరాలను ఒకరిని ఒకరు అడిగి తెలుసుకున్నారు. మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. నాగేశ్వర్ రావు,ఉపాధ్యాయులు కృష్ణా రెడ్డి, వినల్, రవి, అనురాధ, పుష్పలత, పద్మ, లలిత, జనార్ధన్ చారి,శ్రీరాములు, కృష్ణ గురువులను చిరు సన్మానం చేసి గురు భక్తిని చాటుకున్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**-సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్**

**-ఫెడరేషన్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి**

**-సంఘానికి సభ్యత్వమే కీలకం**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి )**




రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. ఆదివారం నిజామాబాద్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ రాను రాను జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో జర్నలిస్టులంతా కలిసిరావాలని, సభ్యత్వ నమోదు ద్వారా సంఘాన్ని బలోపేతం చేసి ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. అడ్ హాక్ కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నిజామాబాద్ జిల్లా అడ్ హాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కన్వీనర్ గా కుంచం శ్రీనివాస్(ప్రజా జాగృతి), కో-కన్వీనర్లుగా పానుగంటి శ్రీనివాస్(జన ప్రజావాణి),రామచంద్రారెడ్డి(సాక్షి), కోరి రాకేష్(ఆంధ్రజ్యోతి),రాజేందర్(నమస్తే తెలంగాణ),లక్ష్మణ్, అనిత (నవ తెలంగాణ), పరమేశ్వర్(ప్రజాదర్బార్),శ్రీకాంత్ (ఆదాబ్ హైదరాబాద్),రాజేందర్ పటేల్, టి. రాజేష్ తదితరులు ఎన్నికయ్యారు. అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను జరపాలని సమావేశం తీర్మానించింది.

# మానవత్వం చాటిన గోనె ప్రతాప్ రెడ్డి

**- కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**



ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామానికి చెందిన మంగలి హరి శంకర్ తన భార్య లివర్ సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని హరి శంకర్ కు 11 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ శశికళ పాండు గౌడ్ 5 వేలు చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి 5 వేలు, కుమ్మెర గ్రామానికి చెందిన నాగరాజు గౌడ్ 5 వేలు, కుమ్మెర మాజీ ఉపసర్పంచ్ శంకర్ 5 వేలు వివిధ గ్రామాలకు చెందిన వారు వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి గూగుల్ పే ద్వారా అందజేశారు.

# కరాటే పోటీల్లో గౌరీ శంకర్ ప్రతిభ



- ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి : మాస్టర్ మురళీధర్ ముదిరాజ్

అమీర్ పేట్, ఫిబ్ర వరి 9(ప్రజాజ్యోతి) :

సీనియర్ జర్నలిస్ట్ గోనెల కుమారస్వామి ముదిరాజ్ కుమారుడు గోనెల గౌరీ శంకర్ ముదిరాజ్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచాడు.ప్రస్తుతం అమీర్ పేటలోని గురుగోబింద్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఆదివారం జరిగిన పోటీల్లో పర్పుల్ బెల్ట్ గెలుచుకున్న ఈ చిచ్చర పిడుగు గతంలో కూడా అనేక విజయాలను సాధించాడు.చిన్ననాటి నుంచి ఆత్మ రక్షణ విద్య పట్ల ఆసక్తి ఉన్న గౌరీ శంకర్ పెరుగుతున్న కొద్ది కరాటే పై పట్టు సాధిస్తూ ఉన్నాడని తల్లిదండ్రులు చెబుతున్నారు.మాస్టర్ ముత్యాల మురళీధర్ ముదిరాజ్ శిక్షణలో రాటు దేలుతున్నాడు అని గోనెల కుమారస్వామి ముదిరాజ్ చెప్పారు. ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నాడని పేర్కొన్నారు.ఈ అపూర్వ సందర్భాన్ని పురస్కరించుకొని మురళీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని అన్నారు. తద్వారా తమను తాము రక్షించుకోవడంతో పాటు ఇతరులకు రక్షణ కల్పించే మానసిక ధైర్యం ఏర్పడుతుందన్నారు.అది స్వీయ భద్రతతో పాటు సమాజానికి కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు.బాల బాలికలు విద్యార్థి దశ నుంచే కరాటే,కుంగ్ ఫు, జూడో వంటివి నేర్చుకోవడం వల్ల వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్,దేహ ధారుఢ్యం,మానసిక పరిపక్వత పెరుగుతాయని వివరించారు.పాఠశాలల్లో కూడా అందుకోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.తన శిష్యుడు గౌరీ శంకర్ ముదిరాజ్ పర్పుల్ బెల్ట్ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.బాబు రాజ్,మోహన్ లతో కలిసి బెల్ట్ ను బాలుడికి ప్రదానం చేశారు.ఈ పోటీల్లో లాశ్వవి పర్పుల్, స్నేహ, అర్జున్ గ్రీన్ బెల్ట్, శశాంక్, కరిష్మా బ్రౌన్ బెల్ట్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ..



-సెయింట్ పీటర్స్ స్కూల్లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో పాల్గొన్న వింగ్ కమాండర్ చక్రవర్తి , %జూ% రెడ్డి , బాల రెడ్డి .

-విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న వింగ్ కమాండర్ చక్రవర్తి , TAరెడ్డి , బాల రెడ్డి..

సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .9 (ప్రజా పాలన) .

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి సీతారాం పురం లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ %జూ% రెడీ , పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సువర్ణ ల అద్వర్యం లో ఆదివారం ఘనంగా జరిగాయి . ఈ వేడుకలకు తెలంగాణ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ చక్రవర్తి , పాఠశాల ఫౌండర్ ఛైర్మెన్ , బాల రెడ్డి లు ముఖ్య అతిధులుగా ఫల్గుణి ప్రారంభించారు . ఈ సందర్భాంగా విద్యార్థులు ధరించిన ( రోబ్స్ )ప్రత్యేక దుస్తులు అందరిని ఆకర్షించాయి . తమ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సాధించిన విజయాలను విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేసి వారిని అభినందించడం జరిగింది.



అనంతరం పట్టాలు మరియు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వింగ్ కమాండర్ చక్రవర్తి మాట్లాడుతూ .. విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు, విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకుని ఉన్నతిలోకి రావాలని, జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు, పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ద్వారా మంచి ఉల్లాసాన్ని అందించడానికి ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల ఛైర్మెన్ బాలరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం పట్ల విద్యార్థుల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు సిబంది తదితరులు పాల్గున్నారు .

# క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తెచ్చేందుకే క్రీడలు

- జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ

- ముగిసిన ఏపీఎల్ సీజన్ -5 క్రికెట్ టోర్నమెంటు

- గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం



యాచారం, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని అయ్యవారిగుడలో నిర్వహించిన (ఏపీఎల్ ) సీజన్ -5 క్రికెట్ టోర్నమెంటు విజయవంతంగా ముగిసింది. టోర్నమెంటులో గేమ్ చేంజర్స్ టీం కి మొదటి బహుమతి, మాస్టర్ బ్లాస్టర్ టీం రెండో బహుమతితో విజేతలుగా నిలిచాయి. మొదటి బహుమతిగా రూ. 18 వేలు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, ప్రభుత్వ ఉద్యోగి కందికంటి గణేష్ అందజేశారు. రెండో బహుమతిగా రూ. 12 వేలు ఉపసర్పంచ్ నక్క మహేందర్, సామ కృష్ణ అందజేశారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ద సిరీస్ బహుమతిగా రూ. 2,500లు గౌర శ్రీనివాస్ గెలుచుకున్నారు. అనంతరం రామకృష్ణ మాట్లాడారు. క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తీసుకురావడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. యువత వీలైనంతగా సమాజాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు నక్క నరసింహ, శ్రీనివాస్, లవకుమార్, వెంకటేష్, కిషన్, బి%శీ%గస్వామి, చంద్రశేఖర్ ,మురళి ఆర్గనైజర్స్ కరుణాకర్ రెడ్డి బుగ్గ రాములు , నరేష్, మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్స్ రావడంతో వ్యవసాయ కూలి మృతి

శామీర్ పేట్, ఫిబ్రవరి 09,(ప్రజాజ్యోతి)



ఫిట్స్ రావడంతో ఓ వ్యవసాయ కూలి మృతి చెందిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. శామీర్ పేట్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన గణేష్ (32) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం కేశవరం గ్రామానికి చెందిన తప్పెట్ల రాములు పొలంలో పనిచేయడానికి వెళ్లాడు. పనిచేస్తుండగా అకస్మికంగా ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడని ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవపంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో కాంగ్రెస్ విఫలం



**– బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**

**చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో విఫలం చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని బిజెపి పార్టీ యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని గత 18 నెలలో 1044 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు అందగా కేవలం 307 మాత్రమే మంజురయ్యాయి. 737 దరఖాస్తులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. ఒక మండలంలోని ఈ పరిస్థితి ఉంటే మొత్తం అన్ని మండలాలలో జిల్లాల్లో రసాయ వ్యాప్తంగా ఎన్ని వేల దరఖాస్తు పెండింగ్లో ఉంటాయో ఊహించడం కష్టం అని అన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పునాది అయిన వ్యవసాయం రంగం ఇలాంటి ఎలక్షన్లు ఎలా నిలబడగలదని అని ప్రశ్నించారు. వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు చేయడం ప్రభుత్వం విఫలం చెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వ్యవసాయం కాకుండా ఇతర రంగాల్లో కూడా పెండింగ్ పనులు పనితీరుల లోపాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్యం విద్య మౌలిక సదుపాయాలు సామాజిక సంక్షేమ రంగాలలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుండా పెండింగ్ లోనే ఉన్నాయని డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు విద్యార్థులకు కార్మికులకు ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధరణి పోర్టల్ విఫలం కావడం వల్ల రైతులు భూయజమానులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన పోర్టల్ రెవెన్యూ నిర్వహణ చేస్తామని ప్రభుత్వం చెప్పిన అది చిత్తుగా విఫలమైందన్నారు. సాంకేతిక లోపాలు పరిష్కారం వివాదాలు ఆలస్యల కారణంగా రైతులు తమ భూములపై హక్కులను పొందలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న రైతులకు ఈ వ్యవస్థ అదనపు భారాన్ని కలిగిస్తుంది అన్నారు. ప్రజలు ప్రభుత్వం ఏమి చేస్తుంది సమస్యలు పరిష్కరించడంలో బాధ్యత ఎందుకు చూపడం లేదని ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు కాకుండా అన్ని రంగాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతగా తీసుకోవాలని ధరణి పోర్టల్ కారణంగా వచ్చే సంక్షోభానికి తక్షణ పరిష్కారం చూపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

# రైతు సంక్షేమానికి మరింత ప్రాధాన్యత





**– ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**
**– సహకార సంఘం నూతన గోదాం ప్రారంభం**

**యాచారం, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):**
నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.. సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రూ.77 లక్షల 50 వేల నిధులతో నిర్మించిన గోదాం.. ఎరువుల్ని నిలువ ఉంచేందుకు రైతులకు ఉపయుక్తంగా ఉండనుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం పనిచేస్తుందని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, విత్తనాలను అందజేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూనే రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రానున్న రోజుల్లో రైతులకు అనేక సంక్షేమ ఫలాలు అందనున్నాయన్నారు. కార్యక్రమంలో డిసిసిబి జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, సహకార సంఘం డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, కొండాపురం కలమ్మ ఇతర డైరెక్టర్లతోపాటు సీఈఓ నాగరాజు, సహకార బ్యాంకు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలకు మోసం



**–తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్**

**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్. పాత్రికేయులతో మాట్లాడుతు దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు అని మండి పడ్డారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. ఇప్పుడు మల్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నరు. గ్రామ సభల పేరిట డ్రామా చేశారు. పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ నేనా? ప్రజా పాలన, గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా? బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్త్రం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగింది. కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూమోసం చేస్తున్నారు. జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే మీ ప్రభుత్వ దృష్టి ఉంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో మీరు చేసిందే ముంది. దరఖాస్తుల పేరిట కాలం వెళ్ల దీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి అని కోరుతూ... ప్రజా పాలనలో దరకాస్తు చేసుకున్న లబ్ధిదారు లకు రేషన్ కార్డు లే కాకుండా ఇందిరమ్మ ఇళ్ళు కౌలు రైతులకు 12000 రూపాయ లు కుడా అందించా లని ఈసందర్భంగా వారు కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్:**
మండలంలోని సత్యగామ గ్రామానికి చెందిన పుప్పాలా రామయ్య భార్య ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 27000రూపాయల చెక్కును ఆదివారం లబ్దిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. ఎవరు అధైర్య పడవద్దు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి మీ సమస్య కోసం కృషి చేస్తానని అన్నారు. వారితోపాటు గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెంకటేశం, రాజిరెడ్డి, సాయిరెడ్డి, చాకలి అంజయ్య, మల్లయ్య, గైని నాగయ్య, అంపయ్య, గైని రాజు తదితరులు ఉన్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ




**కౌడిపల్లి ప్రజాజ్యోతిఫిబ్రవరి9**
మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివ స్వాముల పడి పూజా కార్యక్రమం



జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలనీ శ్రీనివాస్ స్వామి నివాసంలో శివ స్వాముల పనెండు మెట్ల పడి పూజ్యా కార్యక్రమం అంగరంగ వైభంగా నిర్వ హించారు. శివ స్వాములు భక్తి శ్రద్ధలతో మహా పడి పుజ్యా కార్యక్రమం నిర్వ హించారు. ముందుగా పూజారి గణేష్ స్వామి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం శివ స్వాములు పనెండు మెట్ల పూజ్యా కార్యక్రమం నిర్వహించి భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమంలో నిర్వ హించారు. ఈ పూజ్య కార్యక్రమానికి శివ స్వాములు జహీరాబాద్ పట్టణము, చుట్టు ప్రక్కల గ్రామ శివ స్వాములు పాల్గొని భక్తితో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శివ స్వాముల పడి పూజ్యా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు శివ స్వాముల భజనలో నిమగ్న మయ్యారు.శాంతి నగర్, శ్రీనివాస్ స్వామి నివాసం మంతం శివనామ స్మరణతో మారుమోగింది. పూజా కార్యక్రమం అనంతరం శివ స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, మలు స్వామి, కన్న, ప్రదీప్, సునీల్, రాజశేఖర్ స్వామి, రవి, హరికృష్ణ స్వామి, మహేష్, సాయి, నాగేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భవాని మాత జాతర ఉత్సవాలు



బషీరాబాద్ జనవరి 9 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం బాబు నాయక్ తండలో ఆదివారం రోజు భవాని మాత జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది తండావాసులంతా ప్రత్యేక పూజలతో అమ్మవారిని పూజించుకోవడం జరిగింది. ఈ సందర్భంలో ఆరాధ్య దైవం గురువు సేవాలాల్ మహారాజ్ పల్లకి సేవలో సూర్య సంతోష్ ఏపీ నాయక్ నరసింహ తండాలో మొత్తం ఊరేగింపుతో తిరిగి అమ్మవారి గుడికి చేరుకొని తండావాసులు అంతా వారి సాంప్రదాయంగా అమ్మవారిని పూజించి మొక్కులు తీర్చుకున్నారు..ఈ కార్యక్రమంలో తండ గ్రామ పెద్దలు మహిళలు, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్ లో తెలంగాణ బీజేపీ దే





-సమన్వయంతో కృషి చేయాలి

-కాంగ్రెస్ చేసిందేమిటి.....?

-కార్ల కొనుగోలు లో అవినీతికి పాల్పడింది కేసీఆర్ ప్రభుత్వం

-మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్య

మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి ):

ఢిల్లీలో కేజ్రీవాల్ చెల్లె కవిత తో కలిసి సీసాలు అమ్మి శీష్ మహల్ నిర్మించాడని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. మెదక్ లో బీజేపీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా మండల పార్టీ అధ్యక్షుల తో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ హాజరై మాట్లాడారు. అన్నా హజారే శిష్యుడిగా అవినీతిపై పోరాటం చేస్తానని వచ్చిన కేజ్రీవాల్ పాలన అంతా అవినీతి బురదలో మునిగిందన్నారు. చెల్లె కవిత తో కలిసి సీసాలు అమ్మితే వచ్చిన డబ్బుతో కేజ్రీవాల్ శీష్ మహల్ పేరుతో అద్దాల మెడ నిర్మించాడని ఆరోపించారు. మహల్ లో నిర్మించిన టాయిలెట్స్ కు రూ. 50 కోట్లు ఖర్చు చేయడం పై ఢిల్లీ ప్రజల్లో ఆగ్రహం తెచ్చేందుకు ప్రధాన కారణంగా చెప్పారు. అవినీతి మరక ఉన్నా ఏ పార్టీకి ప్రజలు దగ్గరకు తీయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో పాటు కేసీఆర్ ప్రభుత్వం కార్ల కొనుగులు లో కూడా అవినీతికి పాల్పడిందని విమర్శించారు. బీ ఆర్ ఎస్ పార్టీ చేసిన అవినీతి, కుటుంబ పాలన నుంచి ప్రజలు దూరం పెట్టారని అన్నారు. నేటి సమాజంలో కష్టపడి నిజాయితీగా అంటేనే ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని, లేదంటే అధఃపాతాళానికి తొక్కుతారని ఢిల్లీ లో వచ్చిన ఫలితాలే నిదర్శనం గా అభివర్ణించారు. పప్పు యాదవ్ గురించి మాట్లాడడానికి ఏమి లేదన్నారు. ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి కూడా కాంగ్రెస్ కు గాడిద గుడ్డు సున్నానే వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఢిల్లీ లో ఉన్న ఏడు సీట్లకు ఏడు బీజేపీ యే గెలిచిందని, గత కొన్ని పర్యాయాలుగా అక్కడి ప్రజలకు కాంగ్రెస్ కు గుండు సున్నా కే పరిమితం చేస్తున్నారన్నారు. మూడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం వస్తే ముక్త్ భారత్ సాధిస్తామని చెప్పారు. రెండు సీట్లే అన్నప్పుడు అందులో తెలంగాణ నుంచి ఒక్క సీటు, గుజరాత్ నుంచి ఒక ఎంపీ సీటు ఉందని, కానీ తెలంగాణ లో మాత్రం ఇప్పటికీ ప్రభుత్వం రాలేదని అన్నారు. అందరూ కష్టపడితే భవిష్యత్ లో తెలంగాణ లో పక్క బీజేపీ సర్కార్ వస్తుందని ధీమా గా చెప్పారు. 125 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీగా చెప్పే కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేసిందని ప్రశ్నించారు. బీజేపీ పాలనలో మోడీ 370 ఆర్టికల్ రద్దు చేశాడని, రామ మందిరం నిర్మాణం చేశాడని, రోజుల ఆరు కోట్ల మంది వస్తున్న మహా కుంభమేళా ను విజయవంతంగా అక్కడి ప్రభుత్వం కొనసాగిస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటా విఫలమైందని ఆరోపించారు. 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డు అయితే ఒక్కరికీ బెనిఫిట్స్ ఇవ్వకపోగా ప్రభుత్వం ఇస్తామని చెప్పిన డిఎ ను కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, విష్ణు వర్ధన్ రెడ్డి, పంజా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మతులకు నోచుకోని వనంపల్లి బీటీ రోడ్డు

జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండలంలోని వనంపల్లి నుండి సిద్దాపూర్ వైపుగల బీటీ రోడ్డు ధ్వంసం కావడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. అలాగే వనంపల్లి నుండి న్యాల్ కల్ మండలం లోని మిర్జాపూర్ గ్రామం వైపు ఉన్న బీటీ రోడ్డు కూడా ఇదే పరిస్థితి ఉండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దాదాపు 10 సంవత్సరాల క్రితం మి ర్జాపూర్ నుండి వనంపల్లి, సిద్దాపూర్ గ్రామాల మీదుగా ఝరాసంగం వరకు బీటీరోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పనులు నాసి రకంగా చేపట్టడంతో ఆరు నెలలు కాక ముందే బీటీ లేచిపోయి కంకర కనిపించ దంతో వెంటనే అక్కడక్కడ బీటీతో నామమాత్రంగా పనులు చేశారు. కానీ నాణ్యత లోపం మూలంగా ఈ రోడ్డు వెంటనే ధ్వంసమై కంకర తేలడంతో అప్పటి నుండి ప్రజలు ఇబ్బందులు పడు తూనే ఉన్నారు. ప్రస్తుతం బీటీ పూర్తిగా లేచిపోయి కంకరరోడ్డుగా దర్శనమిస్తుంది .ఈ రోడ్డుపై విపరీతమైన కంకర తేలి పోవడంతో పాటు గుంతలు పడడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలుముప్పు తిప్పలు పడుతున్నారు. వర్షాకాలం లోనైతే గుంతల్లో నీరు నిల్వుని వాహ నాలు ప్రమాదానికి గురైన సంఘటనలు ఉన్నాయి.ఈ రోడ్డు కిరు వైపులా ముళ్ళ పొదలు కూడా విపరీతంగా ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వస్తున్న సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి. దీంతో వాహనాల మాట అటుంచితే కనీసం కాలినడకన వెళ్లా లన్నా ఈ రోడ్డు ఏమాత్రం అనువుగా లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దాపూర్ ఝరాసంగం మధ్య ఉన్న బీటీ



రోడ్డుపై కూడా విపరీత మైన గుంతలు పడడంతో గతంలో మట్టి పోసి తాత్కాలికంగా గుంతలను పూడ్చి వేశారు. కాగా సిద్దాపూర్ నుండి రుక్మా పూర్ వైపు ఉన్న రోడ్డు కూడా ధ్వంసమై కంకర తేలిపోయింది. ఆయా రోడ్ల పై వివిధ మండలాల ప్రజలతో పాటు కర్ణాటక, మహా రాష్ట్రలకు చెందిన భక్తులు ప్రయాణిస్తూ ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి వచ్చి పోతుంటారు. కానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని, అటు అధికారులు గానీ ఈ రోడ్ల మరమ్మతుపై శ్రద్ధ చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే గత సంవత్సరం రుక్మాపూర్ నుండి కొద్ది దూరం మాత్రమే బీటీ రోడ్డు ( బీటీ రెన్యువల్ )వేసి అక్కడినుండి సిద్దాపూర్ వైపు రోడ్డు మరమ్మతులు చేయకపోవడం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ధ్వంసమైన ఈ బీటీ రోడ్లను మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాల్లో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల సందడి

**-రిజర్వేషన్ల కేటాయింపులపైనే ఉత్కంఠ లి ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా యంత్రాంగం**

**-వారంలోగా ఎన్నికల షెడ్యూల్**

**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జహీరాబాద్ మొగుడం పల్లి కోహిర్ న్యాల్కల్ ఝరాసంగం మండలాలలో స్థానికసంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికలసందడి మొదలైంది. ఎంపిటిసి, జడ్పిటిసి గ్రామ పంచాయతీలకు, వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈసారికేటాయించే రిజర్వేషన్ల పైనే అందరి దృష్టి ఉంది. ఆశావహులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. గ్రామాల్లో సామాజిక వర్గాలనుబట్టి రాజకీయపార్టీల నాయకు లు రిజర్వేషన్లను ఎవరికివారే అంచనా వేసుకుంటు న్నారు. రిజర్వేషన్లు వెలు వడిన వెంటనే పోటీ చేసేందుకు ఇప్పటి నుంచి సంసిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటి నుంచే ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేగాకుండా ప్రస్తుతం ఉన్న పార్టీలోనే కొనసాగాలా... లేదా వేరే పార్టీలోకి మారాలా అనే ఆలోచనల్లో కొంతమంది ఉన్నట్లు వినిపిస్తుంది. ఇది ఇలా ఉంటే మరికొంత మంది పార్టీలతో సంబంధం లేకుండా ఓటర్లను పలకరి స్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 633 గ్రామ పంచాయ తీలు, 276 ఎంపిటిసిలకు ఎన్నికలు జరగ నున్నాయి. ఇప్పటికే జిల్లా యంత్రాంగం ఎన్నికల ఆ నిర్వహణపై అవసరమైన ఏర్పాట్లు నిమగ్నమై ఉంది. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో, లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచ్లు, ఎంపిటిసిలుగా పోటీ చేయడానికి సిద్ధ మవుతున్నారు. అధికార కాంగ్రెస్పార్టీ నాయకులు జోష్ పెంచుకుంటున్నారు. గతంలో సర్పంచు లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, ఎంపిపి లుగా ఎక్కువ మంది బిఆర్ఎస్కు చెందినవారే గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి



పార్టీకి పనిచేసిన వారు ఈసా రైనా స్థానిక ఎన్నికలలో తమకు పదవీయోగం ఉంటుందని ఆశలో ఉన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి పదవులపై ఆశలు పెంచుకొని వివిధ పార్టీలనాయకులు పార్టీపెద్దల మద్దతు కూడగట్టు కునే ప్రయత్నంలో ఉన్నారు. అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలుపు సాధ్యమవు తుందని ఆపార్టీ నుంచి టికెట్ పొందేందు కు ఆశావహులు ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అధికారంలో ఉండడం కలి సొస్తుందని కాంగ్రెస్లోని ఆశావహు లున్నారు.ప్రతిపక్షపార్టీ అయిన బిఆర్ఎస్ పంచాయతీ ఎన్నిక లపై దృష్టిపెట్టింది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధా నాలు, ఎన్నికలలో కాంగ్రెస్పార్టీ ఇచ్చిన గ్యారెం టీలు అమలుచేయకపోవడం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తేనే స్థానిక ఎన్నికలలో పట్టుసాధిస్తామని ధీమాలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నిక లలో వ్యక్తి ముఖ్యమని పార్టీ కాదని మరి కొందరు వాదిస్తున్నారు. ఏపార్టీమద్దతుతో ఎవరె వరికి పోటీ ఉంటుందో గ్రామాల్లో చర్చించుకుంటు న్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపిటిసి నాకంటూ లెక్కలేసుకుంటున్నారు.

# ఘనంగా బసవ పూజ కార్యక్రమం

**-పాల్గొన్న శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు**





**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణంలోని సుభాష్ గంజ్ లో లి ది గ్రేట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకరప్ప పాటిల్ తన వ్యాపార సంస్థ సిద్దేశ్వర ట్రేడర్స్ స్వంత భవనంలోకి మార్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో శంకరప్ప పాటిల్ ఆహ్వానం మేరకు శాసనసభ్యులు మానిక్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకరప్ప పాటిల్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలియ జేశారు. గ్రామాల నుండి గంజికి వచ్చే రైతులకు వ్యాపారస్తులు అధికారుల సహాయ సహకారాలతో సౌకర్యాలు కల్పించాలని కోరారు. శంకరప్ప పాటిల్ ఎమ్మెల్యేకి సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్, కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నీలా వెంకటేశం, వ్యాపారస్తులు కల్వ చంద్రశేఖర్, కొబ్బాజి వీరేశలింగం, అనిల్ జాజు, ముప్పిడి శ్రీనివాస్, కుంచారం రమేష్, వర్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-స్ఫూర్తిధాయక జీవితాన్ని కొనసాగించాలి**

**ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్)**

రేగోడ్ మండలకేంద్రం లోని జడ్పి హై స్కూల్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2001-2 బ్యాచ్ విద్యార్థులు 23 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో సరస్వతీ మాత విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఇరవై మూడు సంవత్సరాల తర్వాత తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 50 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన జీవితాలను సంతోషకరంగా కొనసాగించాలని ఉపాధ్యాయులు హితవు పలికారు. ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు.



ప్రస్తుతం కొనసాగిస్తున్న విద్యార్థుల వ్యక్తిగత జీవితాలలో కూడా ఆలోచనాత్మకంగా వ్యవహరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేగోడ్ పాఠశాలలో విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు అప్పటి టీచర్లు చేసిన కృషి మరువలేనిదని విద్యార్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. వారు అందించిన విద్యాబుద్ధుల కారణంగానే ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాందేవ్, రాజేశ్వర్, నాగేశ్వర్ రావు, నరేందర్, బేతయ్య, విట్టల్ రావు, చంద్ర శేఖర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అంజిబాబు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ లో ఓపెన్ స్కూల్ తరగతులు ప్రారంభం



**సిర్గాపూర్ ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి) :**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ఓపెన్ స్కూల్ స్టడీ కేంద్రం నందు ఆదివారం అభ్యసన తరగతులను ఎంఈవో నాగారం శ్రీనివాస్, మండల కేంద్ర కోఆర్డినేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...ఓపెన్ స్కూల్ అనేది బడి మానేసి ఇంటి వద్ద ఉన్న వారికి ఉపయోగ పడుతుందని దీన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఇది పదో తరగతి, ఇంటర్ రెగ్యులర్ పిల్లల మాదిరిగా చదువు పూర్తి చేసుకొనుటకు ఒక మంచి సదవకాశమని, ఇందులో ఎస్.ఎస్.సీ, ఇంటర్ నందు 50,50 చొప్పున అభ్యాసకులు రిజిస్టర్ స్టేషన్ అయి పరీక్షలకు, హాజరు కావడానికి సన్నద్ధం అవుతున్నారని, ఇందులో ఉత్తీర్ణులు అయిన వారు రెగ్యులర్ వారి లాగే అన్ని పోటీ పరీక్షలకు అర్హులు కావున ఇంకను తత్కాల్ స్కీమ్ లో రిజిస్ట్రేషన్ కు మరియు పరీక్ష రుసుముకు అవకాశం ఉన్నందున అభ్యాసకులు సిర్గా పూర్ కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులు గట్టు రాంచందర్, సచిన్ రాథోడ్, ముసిలిదార్ మహేందర్, సీఆర్పి శివకుమార్ స్వామి, ఆరే రవీందర్ రావ్ పాల్గొన్నారు.

# కౌడి పల్లి లో మల్లన్న జాతర ఉత్సవాలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 9**

మండలం కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు భాగంగా ఆదివారం గోకుల్ యాదవ్ సంగం సభ్యులు , ఒగ్గ పూజారులు శేఖర్ బృందం ఆధ్వర్యం లో ఆదివారం రోజున గంగ స్థానము బయలుదేరుట కార్యక్రమం నిర్వహించారు మూడవరోజు న సోమవారం దేవుని లగ్నం అగ్నిగుండం మరియు ధ్వజస్తంభం ఉక్కు



గొలుసు బోనాలు తిరుగుట ఒగ్గు కళాకారుల ఒగ్గు కథ నాలుగవ రోజున మంగళవారం నాగవెల్లి బోనాలు అన్నసంతర్పణ ఐదవ రోజు బుధవారం ఎల్లమ్మ కళ్యాణం బోనాలు ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు ఐదు రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని గోకుల్ యాదవ్ సంగం సభ్యులు తెలిపారు.

## ఇండ్లలో దొంగతనం చేసిన నేరస్థుడిని గుర్తించిన పోలీసులు

-తాండూర్ పట్టణ పరిసరాలలో సంచరిస్తున్నట్లు అనుమానం

-నేరస్తుడి ఫోటోలు విడుదల చేసిన పట్టణ పోలీసులు




**తాండూర్ ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి:-**

తాండూరు పట్టణంలో జరిగిన వరుస దొంగతనాల కేసులో నేరస్తుడిగా భావిస్తున్న వ్యక్తి ఫోటోలు తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో లో కనిపిస్తున్న నేరస్తుడు తాండూర్ పరిసర ప్రాంతాలల్లోని పలు ఇండ్లలో దొంగతనాలు చేస్తున్నాడని అని పక్కా సమాచారంతో నిఘా పెట్టామని చెప్పారు. అనుమానితుడిగా భావిస్తున్న ఆ వ్యక్తిని పట్టణ ప్రజలు ఎవరైనా గుర్తించిన ఎలాంటి సమాచారం తెలిసిన మాకు తెలియజేయగలరని కోరారు. అదేవిధంగా తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ సెల్ 8712670049 కు సమాచారం ఇవ్వాలన్నారు.

## దౌల్తాబాద్ జడ్పీటిసి ఎవరికి దా క్కేనో !

- దౌల్తాబాద్ కాంగ్రెస్ జడ్పీటిసి రేసులో కూనిగిరి నరేందర్!



**కొడంగల్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలో ముందుగా జడ్పీటిసి ఎంపిటిసి ఎలక్షన్లు నిర్వహిస్తారనే సమాచారంతో కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం ఆశావాహులు తమకున్న పరచాలతో పైరవీలు చేస్తున్నారా అనడంలో సందేహం లేదు అందునా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కావడం విశేషం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీలో జడ్పీటిసి టికెట్ కోసం చాలామంది ఆశావాహులు పావులు కదుపుతున్న రు ముఖ్యంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, సత్యపాల్ , కోట్ల హనుమంతు , కునిగిరి నరేందర్, వీరన్న తదితరులు తమ వంతు ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం , కునిగిరి నరేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి సన్నితంగా ఉన్న నాయకునితో కలిసి సీఎం సమాచారం. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కావడంతో దాదాపు అన్ని మండలాలలో ఆశావాహులు అధికంగా ఉన్నారనే సమాచారం.

# పల్లె పోరుకు మొదలైన ఎన్నికల సందడి




-రిజర్వేషన్ల కేటాయింపులపైనే ఉత్కంఠ

-ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

-వారంలోగా ఎన్నికల షెడ్యూల్

**కొల్చారం ( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 09 ,**

స్థానికసంస్థల ఎన్నిలకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటికే గ్రామాల్లో పోటి చేసే ఆశావాహులు గ్రూపులు ఏర్పాటు చేసి మమేకమై మర్యాద లు చేయడం తో ఎన్నికల సందడి మొదలైంది. ఎంపిటిసి, జడ్పీటిసి గ్రామ పంచాయతీలకు, వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి కేటాయించే రిజర్వేషన్ల పైనే అందరి దృష్టి సారించి ఆశావహులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. గ్రామాల్లో సామాజిక వర్గాలనుబట్టి రాజకీయ పార్టీల నాయకులు రిజర్వేషన్లను ఎవరికివారే అంచనా వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు వెలు వడిన వెంటనే పోటీ చేసేందుకు ఇప్పటి నుంచి సంసిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటి నుంచే ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేగాకుండా ప్రస్తుతం ఉన్న పార్టీలోనే కొనసాగాలా లేదా వేరే పార్టీలోకి మారాలా అనే ఆలోచనల్లో కొంతమంది మండలం లో ఉన్నట్లు వినిపిస్తుంది. ఇది ఇలా ఉంటే మరికొంత మంది పార్టీలతో సంబంధం లేకుండా ఓటర్లను పలకరి స్తున్నారు. మండలం లో 21 గ్రామ పంచాయ తీలు, 10 ఎంపిటిసిలకు ఎన్నికలు జరగ నున్నాయి. ఇప్పటికే అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణపై అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమై ఉంది. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో, లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచ్లు, ఎంపిటిసిలుగా పోటీ చేయడానికి సిద్ధ మవుతున్నారు.కాగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జోష్ పెంచుకుంటున్నారు. గతంలో సర్పంచు లు, ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు, ఎంపిపి లుగా ఎక్కువ మంది బిఆర్ఎస్ కు చెందినవారే గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేసిన వారు ఈసారైనా స్థానిక ఎన్నికలలో తమకు పదవీయోగం ఉంటుందని ఆశలో ఉన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటిసి వదవులపై ఆశలు పెంచుకొని వివిధ పార్టీలనాయకులు పార్టీ పెద్దల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలువు సాధ్యమవు తుందని ఆపార్టీ నుంచి టికెట్ పొందేందుకు ఆశావహులు ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అధికారంలో ఉండడం కలిసొస్తుందని భావనతో కాంగ్రెస్ ఆశావహు లున్నారు. ప్రతిపక్షపార్టీ లు అయిన బిఆర్ఎస్, బీజేపీ పంచాయతీ ఎన్నిక లపై దృష్టిపెట్టింది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెం టీలు అమలు చేయకపోవడం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తేనే స్థానిక ఎన్నికలలో పట్టుసాధిస్తామని ధీమాలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలలో వ్యక్తి ముఖ్యమని పార్టీ కాదని మరి కొందరు వాదిస్తున్నారు. ఏపార్టీమద్దతుతో ఎవరె వరికి పోటీ ఉంటుందో గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపిటిసి నాకంటూ లెక్కలేసుకుంటున్నారు.నోటిఫికేషన్ విడుదల అయితే తప్ప లెక్కలకు ముగింపు ఉండదని విశ్లేషకులు భావిస్తున్నారు. పంచాయతీ పోరుకు సిద్ధమవుతున్న ఆశావాహులు మండలంలోని 21



పంచాయతీలలో మండల కేంద్రమైన కొల్చారం లో కాంగ్రెస్ దేవన్న గారి శేఖర్, కృష్ణ గౌడ్,మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ కరంట్ రాజగౌడ్, చెన్నయ్య, వై కృష్ణ, విజయ,బిజెపి చింతల యాదగిరి, రాజేందర్ గౌడ్, భూమేష్, అంశాన్ పల్లిలో కాంగ్రెస్ మన్నే రాములు, మన్నే శ్రీనివాస్, బిఆర్ ఎస్ ఇంద్ర సేనా రెడ్డి, కన్నీబోయిన రమేష్, బీజేపీ రవి గౌడ్, పోతిరెడ్డి పల్లిలో కాంగ్రెస్ వజ్జెల శేఖర్ రెడ్డి, రూప్లా, బి ఆర్ ఎస్ శ్రీనివాస్ గౌడ్, నాయిని జలాల్ లో పూర్ కాంగ్రెస్ నాయిని లక్ష్మయ్య, రాయన్న, బీజేపీ దాసు నర్సిములు, భూమగౌడు, కొంగోడు కాంగ్రెస్ లో సామెల్, బి ఆర్ ఎస్ సత్యనారాయణ గౌడ్, వేమారెడ్డి, బీజేపీ సత్యనారాయణ, ఏగొండ, వసూరాం తాండలో కాంగ్రెస్ మోతే పాండు నాయక్,బి ఆర్ ఎస్ వినోద్, బీజేపీ గణేష్, వెంకటాపూర్ లో కాంగ్రెస్ దాడి శేకులు, బి ఆర్ ఎస్ నెల్లి సంఘమేశ్వర్, పెద్దోళ్ల మహేష్, బీజేపీ గంగయోళ్ల యాదగిరి, నాని, పోతం శెట్టిపల్లిలో కాంగ్రెస్ గడ్డ మీది నర్సిములు, పట్లోరి అనిల్,బి ఆర్ ఎస్ కొమ్ముల యాదగౌడ్, చిట్యాల యాదయ్య, సాయిని సిద్దిరాములు, బీజేపీ దయాకర్ గౌడ్, అప్పాజీపల్లిలో కాంగ్రెస్ వెంకట్ గౌడ్ ( గజినీ ) దన్ రాజ్, బిఆర్ ఎస్ చలం యాదగిరి, బీజేపీ కన్నీబోయిన నర్సిములు,నవీన్ గౌడ్, కిష్టాపూర్ లో కాంగ్రెస్ మల్లేష్ గౌడ్, నర్సాగౌడ్, బి ఆర్ ఎస్ గోదావరి, బీజేపీ ఎంబరి శేఖర్, ఎంచర్ల శేఖర్, రాంపూర్ లో మహేందర్ రెడ్డి, రాంరెడ్డి, నెల్లి రాజు, బిఆర్ ఎస్ జంగిటి పోచయ్య, కాశం మోహన్, బీజేపీ సామల యాదగిరి, చిన్నాఘన్ పూర్ లో సావిత్రి రెడ్డి, మంద నాగయ్య, బి ఆర్ ఎస్ నరేందర్ రెడ్డి, సందీప్, పిల్లల రాజగౌడ్, బీజేపీ పంతులు హరీష్, వరిగుంతంలో కాంగ్రెస్ గోవర్ధన్, విజయ్ గౌడ్, బిఆర్ఎస్ సంతోష్, సాజిత్, బీజేపీ శ్రీకాంత్ గౌడ్, సీతారాంతాండలో కాంగ్రెస్ శంకర్ నాయక్,బిఆర్ ఎస్ ,శ్రీనివాస్, హరిచంద్, బీజేపీ మలావత్ ఆజ్య, సంగాయిపేట్ లో అల్లు మల్లా రెడ్డి,సుదీర్ రెడ్డి, బిఆర్ ఎస్ పాశం శ్రీనివాస్ రెడ్డి, మధు గౌడ్, బీజేపీ ఆకుల ఆంజనేయులు, రంగంపేట్ లో కాంగ్రెస్ బండి రమేష్, గొండ కృష్ణ, దుర్గేష్, బి ఆర్ ఎస్ అరిగే రమేష్, అరిగే విజయ్, రాజగౌడ్, బీజేపీ గంగరాజు, చిట్కూల యాదగిరి, తుక్కాపూర్ లో కాంగ్రెస్ శ్రీశైలం, బి ఆర్ ఎస్, ఆంజనేయులు, రవీందర్, బీజేపీ అయిలి కృష్ణ, పైతరలో కాంగ్రెస్ ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మరెల్లి అనిల్, ఎల్లేశం, బిఆర్ ఎస్ రవితేజ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,మురళి గౌడ్, అదం, బీజేపీ పుట్టి ప్రకాష్, కోనాపూర్ లో మాణిక్ రెడ్డి, సంజీవ్ లు, బిఆర్ ఎస్ మోత్కూ మల్లేశం, రమేష్, బీజేపీ బండి రాజు, మందాపూర్ లో కాంగ్రెస్ జనార్దన్ రెడ్డి, అంజగౌడ్, బి ఆర్ ఎస్ విష్ణు వర్ధన్ రెడ్డి, మల్లా గౌడ్, రాజగౌడ్, బీజేపీ తలారి శేఖర్, వెంకట్, ఎనగండ్లలో విరారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మురళి, బిఆర్ ఎస్ సాయిబాబా గౌడ్, కాశినాథ్, శ్రీనివాస్ గౌడ్, బీజేపీ లింగం, శివ ప్రసాద్ లు సంబంధిత పార్టీల మద్దత్తు తో బరిలో నిలిచేందుకు సన్నాహాలు మొదలెట్టారు.రిజర్వేషన్ లు వెలువడిన తర్వాత ఆశవహు లలో మార్పులు సైతం జరుగోచ్చని సీనియర్ నాయకులు అంటున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహరాజ్ 286 జయంతి ఉత్సవాలు





**-సేవా లాల్ జయంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన తాజ మాజీ సర్పంచ్ దివ్యభారతి చరణ్**

సిర్గాపూర్ ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని జమ్లా తాండ తాజా మాజీ సర్పంచ్ దివ్య భారతి చరణ్ సహకారంతో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహరాజ్ 286 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి బంజారా సాంప్రదాయ తలపాగతో సాంప్రదాయాన్ని చాటుకుని వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ ఆట పోటీలను ఎంఈవో నాగారం శ్రీనివాస్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాజా మాజీ సర్పంచ్ దివ్య భారతి చరణ్ మాట్లాడుతూ...సేవాలాల్ మహారాజ్ యావత్ దేశానికి ఒక మార్గదర్శి అని, కేవలం బంజారా నాయకులకు పరిమితం కాదని, ఒకప్పుడు అక్కడక్కడ గిరిజనులు అంటే ఒక చులకన భావం ఉండేదని, సమాజంలో కూడా అవహేళనగా మాట్లాడేవారని, ఇప్పుడు దానికి విరుద్ధంగా ఆదివాసీలు, గిరిజనులు అంటే ఒక అత్యున్నతమైన పదవులలో ఉంటూ, ఉద్యోగాలు సాధిస్తూ సమాజంలో మేము ఏమాత్రం తక్కువ కాదని నిరూపించొకుంటున్నామని, ఈ క్రీడ పోటీల నిర్వహణకు సహకారం చేసిన యువ నాయకులు పరశురాం, తుకారం, నర్సాగౌడ్, రాజు నాయక్ తనవంతు సహకారాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎంపీపీ రమేష్ చౌహన్, సిర్గాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాటిల్, మాజీ ఎంపీటీసీ రాజు పాటిల్, పీడీ(పీటి) విట్టల్ నాయక్, విష్ణు, రామారావు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవులు అంటేనే కొన్ని గ్రామాలను దూరం పెడుతున్న ప్రభుత్వం

**-కొన్ని గ్రామాలలో దళితులకు దక్కని సర్పంచ్ పదవులు**
**-దళితులకు సర్పంచ్ పదవి అందని ద్రాక్షే నా...**
**-అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కోస్గి శివకుమార్**



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 09 :
వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో దళిత సామాజిక వర్గానికి సర్పంచ్ పదవి అందని ద్రాక్షా లా మారిందని మందిపాల్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కోస్గి శివకుమార్ ప్రెస్ మీట్ పెట్టి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం తదనంతరం 2019 వరకు కూడా బీసీ సామాజిక వర్గానికె సర్పంచ్ కుర్చీ పరిమితం అవడం పట్ల ఆ గ్రామ ప్రజలు రాజకీయ నాయకుల పై,అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు.గత 20 ఏళ్లుగా సర్పంచ్ పదవి కోసం దళితులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సర్పంచ్ కుర్చీ దక్కేలా లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా ఈ ప్రభుత్వ హాయంలో దళితులకు సర్పంచ్ కుర్చీ దక్కేలా ఎస్సీ సామాజిక వర్గీకరణ నేపథ్యంలో ఉన్నతాధికారులు దళితులకు సర్పంచ్ కుర్చి దక్కేల ఈసారైనా మార్పునకు శ్రీకారం చుట్టాలని అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు ఉన్నత అధికారులను కోరారు.గత 40 సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలే సర్పంచ్ పదవిని అనుభవిస్తూ ఒక్కసారి కూడా ఉప సర్పంచ్ పదవిని కూడా అనుభవించడానికి నోచుకోలేను దళిత సామాజిక వర్గం ఎక్కడైనా ఉంది అంటే అది మందిపల్ గ్రామంలోనే అని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వ హాయంలోనైనా ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ సీటు కేటాయించి.. సర్పంచ్ కుర్చీ పై దళితుడిని చూసే భాగ్యం కలిగిస్తుందా లేదా అని పలువురు దళిత సంఘాల నాయకులు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మొగులయ్య,వెంకటయ్య,యాదయ్య,చెంద్రయ్య,నర్సిములు,బన్నీ,కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల్లో మైనార్టీలకు రిజర్వేషన్లు కొట కల్పించాలి

**-సయ్యద్ ఇస్మాయిల్**



బొంరాస్ పెట్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి:
బొంరాస్ పెట్ కేంద్రంలో ఆదివారం రోజు ముస్లిం సంఘాల ఐక్యవేదిక జాతీయ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్లిం సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభా నిష్పత్తి ప్రకారం మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మైనార్టీలకు సముచితస్థానం కల్పించాలని ఆయన కోరారు. సచార్ కమిటీ నివేదిక ప్రకారం అత్యంత వెనుకబాటు గురవుతున్న ముస్లిం మైనార్టీలను స్థానిక సంస్థల్లో, ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, జీవన ప్రమాణాల్లో మెరుగవుతాయని ఆయన అన్నారు. విద్యా,ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మెరుగుపరచడం ద్వారా, మైనార్టీల సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోకుండా, మైనార్టీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్, టి.ఎం హెచ్. పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్,ప్రధానకార్యదర్శి అసిఫ్,ఉపాధ్యక్షులు వసీమ్,కార్యదర్శులు నావాజ్,సలాం,మైనారిటీ నాయకులు ముస్తఫా,తదితరులు పాల్గొన్నారు.

# రైతు నిరసన దీక్షా విజయవంతం చేద్దాం



బొంరాస్ పెట్ ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి:
బొంరాస్ పెట్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి ఆదివారం రోజు మాట్లాడుతూ రేపు కొస్గి లో ప్రభుత్వ కళాశాల మైదానంలో జరిగే టిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు నిరసన దీక్షను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న మాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు, మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు మహా ధర్నా కు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.. రైతులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపిటిసిలు,,మాజీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి ,మాజీ ఎంపిటిసి తిరుపతి, కొడంగల్ సోషల్ మీడియా ఇన్చార్జ నెహ్రూ నాయక్ ,మల్లేష్, పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్,మహేష్, అల్లం గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# నేడు నియోజకవర్గానికి తిరుపతిరెడ్డి రాక

బొంరాస్ పెట్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి:
బొంరాస్ పెట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్ మాట్లాడుతూ సోమవారం రోజు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం



యాలాల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి
ప్రతి పల్లె బంగారు పల్లె గా మారాలని సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తున్నారని పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అగ్గనూరు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా మంజూరైన పదిలక్షల రూపాయలతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులను పలు ప్రారంభించి మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించారన్నారు. సంవత్సర కాలంలోనే మునిపెన్నడు చెరగని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోబోతున్నామన్నారు. తాండూరు కొడంగల్ పట్టణాలు ఉమ్మడి హైదరాబాద్ సంగారెడ్డి తరహాలో అభివృద్ధి పథంలో భవిష్యత్తులో దూసుకుపోనున్నాయన్నారు. నియోజకవర్గంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను దౌలాపూర్ లో ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. విద్యకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రైతు పక్షపాతిగా పేరు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలను చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు శ్రీధర్, మాజీ ఎంపీటీసీ గరీవప్ప, మాజీ సర్పంచ్ బీమప్ప, పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉండడమ్మ జాతర ఘనంగా ఉండడమ్మ జాతర



యాలాల్ 9 ఫిబ్రవరి ప్రజా జ్యోతి

యాలాల మండలం లక్ష్మీ నారాయణపూర్, జక్కేపల్లి గ్రామాలలో ఆదివారం ఊరడమ్మ జాతర వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు డప్పు వాయిద్యాలు మధ్య అమ్మవారి దర్శించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, గ్రామ సీనియర్ నాయకులు యాదవ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

యాలాల మండలం లక్ష్మీ నారాయణపూర్, జక్కేపల్లి గ్రామాలలో ఆదివారం ఊరడమ్మ జాతర వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు డప్పు వాయిద్యాలు మధ్య అమ్మవారి దర్శించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, గ్రామ సీనియర్ నాయకులు యాదవ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## తిమ్మాయపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మృతుడు కుటుంబానికి అంత్యక్రియలు నిమిత్త ఆర్థిక సాయం అందించిన యువ నాయకులు



యాలాల్ 9 ఫిబ్రవరి ప్రజా జ్యోతి

యాలాల మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన కురేడి మొగులప్ప తండ్రి హనుమంతు ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు ఈ విషయం తెలుసుకున్న తిమ్మెపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు అంతక్రియలు నిమిత్తం ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలోతాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం రాజు వి అమర్నాథ్ రెడ్డి కొత్తింటి నర్సింలు పోరాడి జగదీష్ పెద్దమ్మ రమేష్ పూరా వెంకటప్ప ఎల్ రమేష్ మాల శ్రీనివాస్ సిహెచ్ పాండు వీ అనిల్ కుమార్ కురువ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలు









-సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా విద్యాసంస్థలు
-ఫౌండేషన్ అభివృద్ధి కోసం సహకరిస్తా
-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
-స్వయం సంగ్ సేవ ప్రచారక్ భాగయ్య,

తాండూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి:-

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జినుగుర్తి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ 2024-2025 వార్షికోత్సవ సెలబ్రేషన్ కార్యక్రమం ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు పివీ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్వయం సంగ్ సేవ ప్రచారక్ (ఆర్ఎస్ఎస్) భాగయ్య,ప్రొఫెసర్ మల్లారెడ్డి, డాక్టర్ మాధవ ప్రభాకర్,బుధర శ్రీనివాస్ మూర్తిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గురుకులం విద్యార్థులు చేసిన వేదమంత్రాలు పూర్ణకుంభం కార్యక్రమంతో సభ ప్రారంభమై స్వామి వారి గీతాలపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నేతృత్వంలో కొనసాగుతున్న విద్యాసంస్థలు ఎంతో అద్భుతమైన విధంగా కొనసాగడం సంతోషం అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా విద్యాభ్యాసిస్తున్న విద్యార్థులు దేశంలోనే అత్యంత ప్రయోజకులు అవుతారని నమ్మకం ఉందన్నారు. అనాతి కాలంలోనే ఎంతో ఆదరణ పొందిన ఏకలవ్య ఫౌండేషన్ రసాయన మందులను పక్కన పెట్టి కేవలం సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేకంగా కేంద్రీకరించడంతో అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్, మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు, రామలింగేశ్వర దేవాలయ మాజీ చైర్మన్ ప్రవీణ్ గౌడ్, గురుకుల పాఠశాల పాలిటెక్నికల్ విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ 23వ వార్షికోత్సవం






-వైభోవంగా శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం
-శివ స్వాముల భజన కీర్తనల మధ్య మారు మ్రోగిన ఆలయం

తాండూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి:-

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెంగోలు గ్రామంలో ని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో శివపార్వతుల కళ్యాణోత్సవం వైభోవంగా జరిగింది. పార్వతి దేవి గ్రామానికి చెందిన వడ్డె జ్యోతి విష్ణుమూర్తి దంపతులు కాగా పరమేశ్వరునితరపునఎర్రమల్లి రాజేశ్వరి సురేష్ దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.ఈ కళ్యాణోత్సవ వేడుక స్వస్తిశ్రీ శాలివాహన శక శ్రీ శుభకృత నామ సం?ర, మాను మాసము. కృష్ణ పక్షము, తదీయ చవితి, ఆదివారము రోజున 2025 రోజున మధ్యహ్నం 12:01 గంటలకు ఉత్తర పక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమందు వేద మంత్రాల సాక్షిగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ధర్మకర్త కె.నర్సిములు,కె.మేఘమారి. ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేషం కార్యదర్శి యం. శ్రీనివాస్,సభ్యులు కె.నరేష్, కరుణాకర్ రెడ్డి,వి.విష్ణుమూర్తి, వి.పులిందర్,బి.అడివప్ప ,బి.క్రిష్ణయ్య,బి. నర్సిములు, జి. నారాయన్ రెడ్డి, జి బాలప్ప,ఇంద్రసేన రెడ్డి, పి. నాగేషం, జి. జయంత్,సి. సాయన్న, పి. పోచయ్య, వి.క్రిష్ణయ్య,గౌడి నర్సిములు, జి.లక్ష్మీకాంత్ రెడ్డి, జి.గోపాల్, జి. బిచ్చప్ప, జి. రాములు, జె. ఎన్. ఎల్లప్ప, ఎ.పండరయ్య, వడ్డె వెంకటయ్య, గౌడి చిన్న నర్సింలు, గౌడి రవి, జలూరి రాఘవేందర్, వివేకానంద యువజన సంఘం, చత్రపతి శివాజీ యువసేన, రఘు సౌండ్ చెంగోల్ పెద్దలుఅన్నదానం చేసిన దాతలు ఎర్రమల్లి ఈశ్వరమ్మ పండరయ్య, పలువురు శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను ప్రజలు పరిష్కరించాలి

కోడంగల్ ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి న్యూస్::

కోస్గిలో నిర్వహించే కేటీఆర్ సభను ప్రజలు బహిష్కరించాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. కోడంగల్ లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కాలం రాష్ట్రంలో అధికారంలో ఉండి కోడంగల్ నియోజకవర్గానికి జిల్లాకు ఒక్క పని అంటే ఒక్క పని కూడా పూర్తి చేయలేదని అన్నారు, కోడంగల్, పరిగి, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గం రైల్వే లైన్ కేంద్రమంత్రి పొడియప్ప ద్వారా 50 శాతం నిధులు మంజూరు చేయిస్తే హరీష్ రావు సిద్దిపేటకు తీసుకువెళ్లారన్నారు, మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాలలో ఏ నియోజకవర్గంలో కూడా బిఆర్ఎస్ ఒక్క స్థానాన్ని కూడా గెలవలేదన్నారు, మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడంతో ఎన్నికల్లో ఓడించారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 6 గ్యారంటీలు ఇస్తామని చెప్పిన విధంగానే ఒక్కొక్కటి అమలు చేస్తుందన్నారు, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు, గతంలో బిల్లులు కట్టకపోతే లైన్మెన్లు కరెంటు తొలగించేదని ఇప్పుడు ఉచిత కరెంటు ఇవ్వడంతో అలాంటి సమస్య లేదన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం 32వేల ఇండ్లను కోడంగల్ నియోజకవర్గంలో ఇచ్చామన్నారు, ప్రాణహిత చేవెళ్ల ద్వారా పరిగి వరకు కాలువ ద్వారా నీళ్లు తీసుకురావాలని ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంటే కొండపోచమ్మ పేరుతో మీ ప్రాంతానికి తీసుకువెళ్లి ఈ ప్రాంతాన్ని ఏడారిగా మార్చారన్నారు, కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తుంటే కేటీఆర్ కలెక్టర్ ను చంపించాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు, బిజెపి , బిఆర్ఎస్ రెండు ఒకే ఏ జెండాతో పనిచేస్తున్నాయన్నారు, ఈ కార్యక్రమంలో నారాయణపేట గ్రంధాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్. మార్కెట్ కమిటీ చైర్మన్ పట్నం అంబయ్య గౌడ్. కోడంగల్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్. యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు. ఎండి. యూసుఫ్. దౌల్తాబాద్ మండల అధ్యక్షులు వెంకట్ రావు. కాంగ్రెస్ నాయకులు మున్నీర్. రాజేందర్ రెడ్డి. రఘువర్ధన్ రెడ్డి. ఉషా రాణి. శంకర్ నాయక్. ఎస్ఎం. గౌసన్. సోమశేఖర్. ఆసిఫ్ ఖాన్. బాల్ రాజు. నర్సింలు గౌడ్. రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో విజయం సాధించిన ఇబ్రాయిల్ చిట్టెంపల్లి



-మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి బహుమతి ప్రధానం

-క్రీడలలో ప్రోత్సహిస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్

మోమిన్ పెట్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)

క్రీడలలో పోటీ తత్వం ఉండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు ఆదివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని ఇబ్రాయిల్ చిట్టెంపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ క్రీడలకు ఐదు టీములు పాల్గొనడం సంతోషకరమైన విషయం క్రీడలలో పోటీపడి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగిందని అన్నారు విద్యార్థులు క్రికెట్ టీమ్ లో ఉత్సాహంగా పాల్గొని క్రికెట్



విజేతలుగా గెల్పొందడం అభినందనీయమని అన్నారు ప్రతి ఆటలలో విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా విజయం సాధించడానికి పోరాడాలని అన్నారు గెలుపు ఓటమి విద్యార్థులకు సమంజసమే ప్రతి విద్యార్థి గెలుపడం వాడడం సర్వసాధారణంగా జరుగుతుంది దానికి నిరసన పడే అవసరం లేదని మళ్ళీ ప్రయత్నం చేయడం విద్యార్థి యొక్క లక్షణం అని అన్నారు క్రికెట్ వాలీబాల్ బ్యాట్మెంటల్ కబడ్డీ హాకీ రకరకాల ఆటల్లో పాల్గొనాలని ఆటలు ఆడడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు మానసిక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు ఆడడం వలన ధైర్య సాహసాలు పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూత్ టీం సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి

ఇటీవలే నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కొండేటి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మల్లయ్య గౌడ్, సంఘమ్ నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ మృతి బాధాకరమని శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బకీరయ్య గౌడ్,జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల అధ్యక్షుడు కిషోర్ గౌడ్, పెద్దపల్లి మాజీ సర్పంచ్ బాలస్వామి గౌడ్,సంజీవ గౌడ్,వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

-మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్.

నర్వ మండలం ఫిబ్రవరి - 9 ( ప్రజా జ్యోతి )



నేడు నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రైతు వేదికల వద్ద కళ్యాణ లక్ష్మి షాది ముబారక్,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. ఈ యొక్క చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరై పంపిణీ చేయడం జరుగుతుంది. పాతర్చేడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చిన్నారులకు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది. నర్వ మండలంలోని ఉందేకోడు గ్రామంలో బీరప్ప దేవర్ల బండారు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. చివరగా మక్తల్ నియోజకవర్గ పరిధి లోని మరికల్ మండలం కన్మనూర్,చిత్తనూర్,ఎక్లాస్పూర్,జిన్నారం గ్రామాల లబ్ధిదారులకు కన్మనూర్ రైతు వేదిక నందు మధ్యాహ్నం 11:15 నిమిషాలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కిసాన్ సెల్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,బీసీ సెల్, ఎస్సీ సెల్,మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు. లబ్ధిదారులు,మహిళలు తదితరులు పాల్గొనాలన్నారు.

## నేడు రైతు మహా ధర్నాకు ప్రజలు తరలిరావాలి:మాజీ ఎమ్మెల్యేల పట్నం నరేందర్ రెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి90:

కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రంలో నేడు బిఆర్ఎస్ పార్టీ తరఫున నిర్వహించబోయే రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని మద్దూర్ మండలంలో షా గార్డెన్ లో మీడియా సమావేశం నిర్వహించి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో 6 హామీలతో 420 పథకాలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చి నేడు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని విమర్శించారు. నేడు10 వ తేదీన నిర్వహించే రైతు మహాధర్నాకు కేటీఆర్ వస్తున్నారు. కావున మద్దూర్,కొత్తపల్లి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ఈ ధర్నాకు హాజరు అయి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల బి ర్ ఎస్ మండల అధ్యక్షుడు వంచర్ల గోపాల్,కొత్తపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు యండి. సలీమ్,మాజీ కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి,భాస్కర్ రెడ్డి,బసప్ప,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి మిత్ర ఫౌండేషన్ ఆర్థిక భరోసా...



కల్వకుర్తి ఫిబ్రవరి9 ( ప్రజా జ్యోతి ):
కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన నరహరి అక్షిత అనే యువతి ఇంజనీరింగ్ చదువుతుంది.. నరహరి అక్షిత కళాశాల ఫీజు డబ్బులు కట్టడానికి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు తక్షణమే ఆదివారం మిత్ర ఫౌండేషన్ తరపున 5,000/- రూపాయల నగదును ఆర్థిక సహాయంగా యువతి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మిత్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో నరహరి అక్షిత చదువుకు ఆర్థికంగా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు కుడుముల చంద్రకాంత్ రెడ్డి,సభ్యులు రవూఫ్,నరేష్, రసూల్ ఖాన్,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఆర్థిక చేయూత...



కల్వకుర్తి ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి )
కల్వకుర్తి మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య,నాగమ్మ,మహేష్, లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఆదివారం మృతుల కుటుంబాలకు జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం తన వ్యక్తి గతంగా మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు 6000/- రూపాయల నగదును స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మకొండ బాల్ జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధి తన వంతు సహకారం అందిస్తా...

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...



కల్వకుర్తి ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి ):
పురాతన దేవాలయాలతో పాటు నూతనంగా నిర్మించే దేవాలయాల అభివృద్ధికి తన వంతు ఆర్థికంగా సహకారం అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కల్వకుర్తి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనను దేవాలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ జంగారెడ్డిపల్లి గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కి తన వంతు ఆర్థికంగా సహకారం అందిస్తానని తెలిపారు.కల్వకుర్తినియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఐక్యత ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో...దేవాలయ కమిటీ సభ్యులు లింగారెడ్డి,అల్వాల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, పరమేశ్వర్,బన్నె శ్రీను,బన్నె శ్రీధర్,రాములు,ఆంజనేయులు,రామకృష్ణ లతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్న లయన్ విజయానంద్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:
లయన్స్ క్లబ్ ఎంపవర్ రీజియన్ 7 మీట్ లో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో లయన్ విజయానంద్ కు ఉత్తమ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్నరు. శనివారం నగర శివారులోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపోవర్ రీజియన్ 7 చైర్మన్ లయన్ అనిల్ పటేల్, ప్రత్యేక అతిథి లయన్ ప్రకాష్ రావులు అందచేశారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ అవార్డు రావడానికి మంచి కార్యక్రమాలు చేసి తనకు సహకరించిన వారి జోన్ లోని లయన్స్ క్లబ్బ్ ఇందూర్, కామారెడ్డి, కామారెడ్డి వివేకానంద, సదాశివనగర్ అధ్యక్షులు, సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.



# ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలని పెంచడంలో పిఆర్టియు కృషి ఎనలేనిది

-జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ
-ఘనంగా పిఆర్టియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
-ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి గెలిపిద్దాం
-ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్




మెదక్ (ప్రజాజ్యోతి )
పిఆర్టియు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవంపురస్కరించుకొని. ఆదివారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవన్లో మెదక్ జిల్లా శాఖఆధ్వర్యంలో ఘనంగా పి ఆర్ టి యు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆవరణలో పిఆర్టియు టి ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ వ్యవస్థాపకులు కీ.శే సామల యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం పి ఆర్ టి యు మెదక్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ పతకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుమాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలని పెంచడంలో పిఆర్టియు చేసిన కృషిని వివరించారు . ఉపాధ్యాయ సమస్యలను సాధించడంలో పిఆర్టియు ముందుంటుందని 54 సంవత్సరాలనుండి పిఆర్టియు ఎన్నో జీవోలను సాధించిన సంఘం అని ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు అనేక రకాల సదుపాయాలను కల్పించడంలో పిఆర్టియు సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు.రాబోయే కాలంలో కూడా ప్రతి ఉపాధ్యాయునికి ఉన్న సమస్యల సాధనలో పిఆర్టియు కృషి చేస్తుందని పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను, మరియు 317 సమస్యను సాధించడానికి పి ఆర్ టి యు రాష్ట్ర శాఖ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. మరియు కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను మోడల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను , సాధించడానికి, సిపిఎస్ రద్దు గురించి పిఆర్టియు తీవ్రంగా పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ మాట్లాడుతూ, ఉపాధ్యా యుల సమస్యల సాధనకై నిరంతరం పోరాటం చేస్తుందని మరియు ఈ నెల 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టి ఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి కి అధిక మెజార్టీ తెచ్చే విధంగా ప్రతి పిఆర్టియు కార్యకర్త కష్టపడాలని ఆయన కోరారు . మెదక్ జిల్లాలో సంఘ ఉన్నతికి శ్రమించి , సంఘ ఔన్నత్యం కోసం పనిచేసిన సీనియర్ ఉపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, దుర్గయ్య సత్యనారాయణ రెడ్డి మహేష్ , వీరేందర్ , సుధాకర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి, వెంకట్రాం రెడ్డి , అనిల్ రెడ్డి, పంతులు రాజు, హరిబాబు, జనార్దన్, శ్రీనివాస్ , నవీన్, నరేందర్ రెడ్డి, సతీష్ రావు , చందర్ గురువనాయుడు , సురేష్ , త్వార్ల శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్ జిల్లాలోని వివిధ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా , బాధ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌళిక వసతుల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**-గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**- పలు గ్రామాల్లో రూ. 18.71 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం**

**వనపర్తి, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్యారెంటీల అమలుతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి రూ. 18.71 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని తెలిపారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం,రోడ్డు రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడం ద్వారా జీవన ప్రమాణాలు సుస్థిరమవుతాయన్నారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి వీరాయ పల్లి గ్రామంలో మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ చివరికల్లా ఒక్క పెండింగ్ పనులు లేకుండా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇళ్లులేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. ముందుగా, పెద్దమందడి మండల పరిధిలో ని చిలకటోని పల్లి గ్రామంలో రూ.9.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం వెల్టూర్ గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజ్, గట్ల ఖానాపూర్ లో రూ. 3.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అల్వాల్ మంగంపల్లి బి.టి రోడ్డు, రూ.10 లక్షల వ్యయంతో డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో అమ్మ పల్లి నుండి పెద్దమందడి వయా సోలార్ ప్లాంట్ వరకు వేయనున్న బి.టి. రోడ్డు పనులకు, గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ పనులకు, మదిగట్ల గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు కు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంఖుస్థాపనలు చేశారు. అనంతరం, మొజర్ల గ్రామ పంచాయతీలో మంత్రి జూపల్లి, తూడి మేఘా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మొజర్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన కామన్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు. అల్వాల గ్రామపంచాయతీలో అల్వాల నుండి పెద్దమందడికి రూ. 4.75 కోట్ల వ్యయంతో బి.టి రోడ్డు, గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో డ్రైన్ పనులకు, గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షలతో సి.సి. రోడ్డు, రూ. 5 లక్షల వ్యయంతో డ్రైన్ పనులకు, వీరాయ పల్లి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో డ్రైన్, సి.సి రోడ్డు పనులకు, పామిరెడ్డీ పల్లి గ్రామ పంచాయతీలో రూ. 20 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు, పామిరెడ్డి పల్లి, జంగమయపల్లి - బలిజపల్లి గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో సి.సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు భూమి పూజ, జంగమాయ పల్లి నుండి మమ్మయపల్లి వరకు రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మ్ మచనున్న బి.టి రోడ్డు పనులకు ఆర్డీఓ, గ్రామ రాజకీయ ప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన చేశారు. దొడగుంట పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు, అంకాయ పల్లి తండా నుంచి దొడగుంట పల్లి వరకు రూ.1.20 కోట్ల తో బీటీ రోడ్డు, అదేవిధంగా తండాలో సీసీ రోడ్లు, అదేవిధంగా పెద్దమందడిలో రూ. 5 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణానికి



శంకుస్థాపనలు చేశారు. జగత్ పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు, మణిగిళ్ల గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెద్దమందడి ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈలు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**



మోస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. నగరంలోని నిఖిల్ సాయి హెూటల్ లో పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోట కలుసుకున్నారు. ఆనాటి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ 28 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకుని వేడుక నిర్వహించుకుని, చదువు చెప్పిన విద్యార్థులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయుల వల్లనే తాము ఉన్నత స్థాయిలో ఉన్నామని, తమ ఎదుగుదలకు కారణమని చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, గణేష్, లక్ష్మణ్. మొగులయ్య, శంకర్ గౌడ్, వెంకటరెడ్డి, రవీందర్, స్వప్న, సుధాకర్ రెడ్డి, కవిత, సంగీత పాల్గొన్నారు.

# అభిమన్యు రెడ్డి దాతృత్వం.. బంగారు మైసమ్మ దేవాలయం అభివృద్ధికి రూ.1లక్ష 50 వేల విరాళం



**జడ్చర్ల : ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి, అభివృద్ధి నిమిత్తం బిఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి రూ.1.50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్, నాయకులు కృష్ణా రెడ్డి, లింగం, మహేష్ గౌడ్ లు ఆదివారం దేవాలయాన్ని సందర్శించి బంగారు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.1.50 వేల రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కోట్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ యువ నాయకులు అభిమన్యు రెడ్డి దేవాలయాల, బడుల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడంలో ముందుంటారని, అందులో భాగంగానే శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధి నిమిత్తం రూ. 1లక్ష 50 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్, గుండు చంద్రశేఖర్, మిద్దె నాగరాజు, జయ శ్రీవాత్సవ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 09 ప్రజాజ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం దాదాపు 7 గంటల సమయంలో నల్లవెల్లి రోడ్డు సమహింపంలోని ఉప్పల కృష్ణయ్య బట్టల దుకాణం దాదాపు 50 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడు.ఎవరైనా గుర్తుపట్టగలిగితే సమాచారం ఇవ్వాలని ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

## యాదవులకు రాజ్యాధికారమే లక్ష్యం

–చలసాని వెంకట్ యాదవ్




నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 09 ప్రజాజ్యోతి

యాదవులకు రాజ్యాధికారమే లక్ష్యంగా యాదవ విద్యావంతుల వేదిక పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలసాని వెంకట యాదవ్ అన్నారు,ఆదివారం జిల్లా కేంద్రంలోని మాతృభూమి కళాశాలలో అవగాహన తరగతులను నిర్వహించారు. సదస్సు లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకట యాదవ్ మాట్లాడుతూ యాదవుల రాజకీయ ఆర్థిక సంస్కృతిక వాటా కోసం ఉద్యమించాలనే లక్ష్యంతో,రాజకీయ ఆర్థిక సంస్కృతిక సమానత్వం సాధించే బాధ్యతతో యాదవ విద్యావంతుల వేదిక పనిచేస్తుందని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని జిల్లాల్లో జిల్లా స్థాయి చైతన్య సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు చేస్తున్నామని యాదవ విద్యావంతులను మేధావులను యాదవ సమాజానికి చేరువచేసి యాదవజాతి ఎదుగుదల కు ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మేడమోని విజయేందర్ యాదవ్,జిల్లా అధ్యక్షుడు మధుగని రామకృష్ణ యాదవ్,ఎల్లూరు బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరభద్రుడి ఊరేగింపు

–గురు స్వామి పలుస విజయకుమార్



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి

నేడు (సోమవారం) శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వీరభద్రుడి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురుస్వామి పలుస విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శివ దీక్ష స్వాములతో సామూహికంగా వీరభద్రుని సేవా మార్కెట్ శివాలయం నుంచి ఊరేగింపు ప్రారంభమై కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు కొనసాగుతుందని వీరభద్రుడి ఊరేగింపు కార్యక్రమంలో శివ స్వాములతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

# పాలెం వెంకన్న స్వామికి మంగళసూత్రం అందజేత



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలివేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామికి ఆదివారం పాలెం గ్రామానికి చెందిన భక్తులు ఓరు గంటి ఆనంద్-రజిత దంపతులు సుమారు 37 వేల రూపాయల విలువగల బంగారు మంగళ సూత్రం,ముక్కుపుడక ను ఆలయ అర్చకులు కురవి రామానుజాచార్యులకు అందజేశారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనంద్ కుటుంబానికి స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంతి కుమార్,చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కోదండ రామాలయం ఇంకే వాస్కోత్సవాలు.



ప్రజా జ్యోతి ఆర్ సి, బీర్కూరు ఫిబ్రవరి 09 బీర్కూరు.

శ్రీ కోదండ రామాలయ తృతీయ వార్షికోత్సవం 10-02-2025 సోమవారం ఉదయం 8 గంటలకు అభిషేకం,గణపతి పూజ,పుణ్య హవచనం,సర్వతోబాధ్ర మండపరాధన, నవగ్రహ మండపరాధన,ప్రధాన దేవత ఆరాధన. హొమం, పూర్ణాహుతి,నీరాజనం,మంత్రపుష్పం, మహా అన్నప్రాసద వితరణ నిర్వహించబడును అని తెలిపారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు కాగలరని కోరారు.
దర్శనం అనంతరం భక్తులు అధిక సంఖ్యలో మహాన్నదన కార్యక్రమములో ,పాల్గొనాలని ఆలయకమిటీ సభ్యులు ప్రవీణ్ గుప్తా తెలిపారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా



రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)


ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయబడింది. శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రజల విజ్ఞాపనలను స్వీకరించేందుకు కలెక్టరేట్‌లో రూం నంబర్ 25 వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత దరఖాస్తులు హెల్ప్ డెస్క్‌లో సమర్పించవచ్చని తెలిపారు.

# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ కార్యశాల



రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి అసెంబ్లీ కార్యశాల బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఎంతో కీలకమని అన్నారు. వచ్చే పదిహేను రోజుల్లో ప్రతి బీజేపీ కార్యకర్త ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. తాజా బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే



విధంగా తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యంగా పన్ను రాయితీ, తక్కువ వడ్డీ రేటుతో గృహ రుణాలపై ఇచ్చిన లబ్ధి వంటి అంశాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఆరు హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, నిరుద్యోగ భృతి చెల్లింపులోనూ, ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను అందించడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర మండలి సభ్యుడు వీపుల్, బీజేపీ యువజన విభాగం అధ్యక్షుడు వేణు, ఓబీసీ విభాగం నాయకుడు బాల్ రాజు, శ్రీకాంత్, భరత్, శ్రీనివాస్, నరేందర్, శ్రీధర్, సంపత్, సురేష్, అనిల్, రమేష్, ప్రవీణ్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి






-ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి హైమావతి రెడ్డి

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):

రానున్న పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి హైమావతి రెడ్డి అన్నారు.ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం,మాల్తుమ్మెద గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపీ అభ్యర్థులకు వేసి గెలిపించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఎంతో కీలకమని అన్నారు. వచ్చే పదిహేను రోజుల్లో ప్రతి బీజేపీ కార్యకర్త ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి అండగా గ్రాడ్యుయేట్ లు టీచర్ లు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు ప్రజాప్రతినిధులు,నాయకులు,విజ్ఞానవంతులైన పట్టభద్రులను కలిసి కరపత్రాన్ని అందజేసి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు మడపు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు,ప్రధాన కార్యదర్శి కిషన్, బీజేపీ నాయకులు రాజు, విష్ణు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియకు బ్రేక్ - ప్రజల్లో నిరాశ

-ప్రభుత్వ ప్రకటనతో ప్రజల్లో ఉత్సాహం
-కానీ మరుసటి రోజే ప్రక్రియకు బ్రేక్
-స్పష్టత లేక గందరగోళం - నిరీక్షణలో లబ్ధిదారులు

రాజంపేట, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)



కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని తెలిసిన వెంటనే ప్రజలు ఉత్సాహంగా మీ సేవా కేంద్రాలకు క్యూ కట్టారు. అయితే, సర్వర్ సమస్యల కారణంగా అప్లికేషన్ల దాఖలీలో అంతరాయం ఏర్పడటంతో నిరాశ నెలకొంది. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామని ప్రకటించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ మరుసటి రోజే ఈ ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ వేయడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సర్వర్ సమస్యలు నిరీక్షణలో లబ్ధిదారులు మీ సేవా కేంద్రాలకు వెళ్ళిన ప్రజలు గంటల తరబడి వేచిచూసినా, సైట్ ఓపెన్ కాకపోవడంతో అప్లికేషన్ల ప్రాసెసింగ్ పూర్తికాలేదు. నిరుత్సాహంతో కొందరు వెనుదిరిగారు. అధికారుల క్లారిటీ లేకపోవడం గందరగోళానికి దారి రేషన్ దరఖాస్తులపై మరింత స్పష్టత కోసం అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జిల్లా సివిల్ సప్లై అధికారులకు ఈ విషయంపై స్పష్టమైన సూచనలు అందించాలని వాట్సాప్ మెసేజ్‌లు పంపినట్లు తెలుస్తోంది. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని నివారించేందుకు ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎల్లారెడ్డి మండల బంజారా యూత్ సంఘం అధ్యక్షుడిగా గణేష్ నాయక్

నాగిరెడ్డిపేట్,(ఎల్లారెడ్డి)ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)

ఎల్లారెడ్డి మండలంలోని ఆదివారం ఆల్ ఇండియా బంజారా భవనంలో ఆదివారం మండల బంజారాల యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల బంజారాల యూత్ అధ్యక్షునిగా మాలోత్ గణేష్ నాయక్, ఉపాధ్యక్షుడిగా మాలోత్ సుభాష్, ప్రధాన కార్యదర్శిగా కోలా సేవ్య నాయక్, కోశాధికారులుగా దానవత్ బన్సీలాల్, సభావత్ సంగారం నాయక్, సహాయ కార్యదర్శులుగా అంగోత్ రాజేంద్రప్రసాద్, మెగావత్ సంతోష్, ప్రచార కమిటీ సభ్యులుగా రాంజీ నాయక్, ప్రధాన సలహాదారులుగా విజయ్, సాంస్కృతి కార్యదర్శులుగా పవర్ సాయి తరుణ్, బన్సీలాల్, క్రీడా కార్యదర్శులుగా సభావత్ కుమార్, విస్లావత్ లక్ష్మణ్ లను ఏకోరేగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ తండాల యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నీలి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వాయిదా

రాజంపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)



19 సంవత్సరాల లోపు పిల్లలకు నట్టల నివారణ కోసం అందించే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు రాజంపేట వైద్య అధికారిని డాక్టర్ విజయ మహాలక్ష్మి, తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు నేడు చేపట్టాల్సిన ఈ కార్యక్రమాన్ని, కొత్త ఆదేశాలు వచ్చిన తర్వాత మాత్రమే కొనసాగిస్తామని ఆమె వెల్లడించారు. ప్రజలు సహకరించాలని, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం మాత్రల పంపిణీ కీలకమైనదని ఆమె సూచించారు.

# యువతను బానిసలుగా మార్చిన ముఠా పోలీసుల అదుపులో



రాజంపేట (బిక్కనూర్) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)

బిక్కనూర్ మండలంలో గంజాయి విక్రయిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బిక్కనూర్ ఎస్ఐ ఆంజనేయులు వెల్లడించిన వివరాల ప్రకారం, మండల కేంద్రం, జంగంపల్లి, రామేశ్వర్‌పల్లి గ్రామాలకు చెందిన కొంత మంది యువకులు మహారాష్ట్ర నుంచి గంజాయి తెచ్చి విక్రయించడంతో పాటు, దాన్ని సేవిస్తూ పలువురు యువకులను బానిసలుగా మార్చారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు చర్యలు చేపట్టి, నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణ అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల హెచ్చరిక:గంజాయి విక్రయాలు, వినియోగం యువతను చెడు మార్గంలో నడిపిస్తాయని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టి, వారు సరైన మార్గంలో నడవాలని చూడాలని సూచించారు. గంజాయి విక్రయం, రవాణా చేసే వారి గురించి సమాచారం అందించిన వారికి భారీ పారితోషికం ఇచ్చే అవకాశం ఉందని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసు అధికారులు తెలిపారు. చట్టపరమైన చర్యలు: గంజాయి వంటి మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఉంటున్న

**-బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి**

సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిలో ఉంటున్నట్లు, ఈనెల 10న నామినేషన్ వేస్తున్నట్లు బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి వెల్లడించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల సంఘం బలపర్చిన అభ్యర్థిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ పోటీ చేయాలని స్నేహితులు, శ్రేయోభిలాషుల కోరికతో నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చానని, మంజీర అక్షర ప్రభ కార్యక్రమాల ద్వారా వయోజనులకు విద్య బోధించానని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల గొంతుకగా తన గొంతు శాసనమండలిలో వినిపించాలనే కోరిక మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు.



ఉమ్మడి నాలుగు జిల్లాల ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో బడ్జెట్ ప్రవేటు పాఠశాలల సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రవీందర్ రెడ్డి హరిప్రసాద్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

కొమురవెల్లి ప్రజాజ్యోతి :

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు నాలుగవ ఆదివారం సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సతీష్ పార్కింగ్ ప్రదేశాలను, శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలను, టెంపుల్ ఆవరణను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి, కమ్యూనికేషన్స్ సెట్ ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ మాట్లాడుతూ నాలుగవ ఆదివారం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం 210 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, మరియు సీసీ కెమెరాల ద్వారా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ప్రశాంతంగా దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. లేదంటే నేరుగా పోలీస్ స్టేషన్



రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, టాస్క్ ఫోర్స్ సిఐ జానకిరామ్ రెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ రాజు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ మహా ధర్నాను జయప్రదం చేయాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**- మహా ధర్నా జయప్రదానికై చింతుళ్ళల్లో ముమ్మర ప్రచారం**

యాచారం, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):



కేంద్ర బడ్జెట్ వ్యతిరేకిస్తూ నేడు ఇందిరా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం చింతుళ్లలో మహాధర్నా ఆవశ్యకతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడారు. తెలంగాణకు ద్రోహం బడా బాబులకు బోజ్యం అన్నట్లుగా కేంద్ర బడ్జెట్ ఉందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా శ్రామిక బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిందని కూలీలు రైతులు కార్మికుల కోసం కాదన్నారు. అన్ని వర్గాల వారికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవాళ అన్నారు. ఇందుకోసం జరిగే మహాధర్నాలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, మహిళా సంఘం నాయకులు అరుణమ్మ, శాఖ కార్యదర్శులు మహేందర్ భగత్ డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు మస్కు రూపేందర్, ఎస్ఎఫ్ఐ గ్రామ కార్యదర్శి వంశీ పార్టీ సభ్యులు ఎంజి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## పంప్ హౌస్ పనులు వేగవంతం చేయాలి

**-ఇరిగేషన్ అధికారుల తో మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట ప్రజాజ్యోతి :

132నియోజకవర్గం లోని నంగునూర్ మండలం ఘన్ పూర్ గ్రామం లో లో నిర్మిస్తున్న ఘన్ పూర్ పంప్ హౌస్ నిర్మాణ పనుల జాప్యం పై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా ఇప్పటికి విద్యుత్ సరఫరా అందించామని, అందుకు అవసరం అయిన భూసేకరణ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని పనులు ఎందుకు జరగడం లేదన్నారు..పనులు వేగవంతం చేసి ఈ నెలకారులో పనులు పూర్తి చేసి పంప్ హౌస్ ను అందుబాటులో కి తేవాలని కోరారు. అదేవిదంగా ఇప్పటికే రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా నీకు విడుదల చేయడం జరిగిందని మండలం లోని కాలువ ల ద్వారా అన్ని చెరువులు నీళ్ల చేరే విధంగా అధికారులతో సమన్వయ కావాలని నాయకులు అందుకు చొరవ చూపి రైతులకు మేలు జరిగేల చూడాలన్నారు

## తప్పిపోయిన పాపను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన కొము రవెల్లి పోలీసులు

కొమురవెల్లి ప్రజాజ్యోతి




:భూపాలపల్లి జిల్లా కు చెందిన ఖుషి (6) సంవత్సరాల కొము రవెల్లి జాతరలో తప్పిపోయి ఏడ్చుచుండగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పాపను చూసి పోలీస్ కంట్రోల్ రూమ్ కు తీసుకొని రాగా కంట్రోల్ రూమ్ లో ఉన్న పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా మైక్ లో అనౌన్స్ చేయగా పాప తండ్రి హరీష్ రాగానే విచారణ జరిపి పాపను తల్లిదండ్రులకు అప్పగించారు . పాపను క్షేమంగా అప్పగించిన పోలీసులకు పాప తల్లిదండ్రులు కృతజ్ఞత తెలిపారు.

## విగ్రహ ప్రతిష్టాపనకు ముస్తాబైతున్న పోచమ్మ తల్లి ఆలయం.

**-నేడు సాటాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన.**

రెంజల్, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి ):



రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నేటి రోజున సాటాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఉదయం 9 గంటలకు మహా యజ్ఞం అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి తరువాత భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.